సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 148 వెల : 4 మంగళవారం 13 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

- ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబుడులు
- లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన
- ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్



/హైరాబాద్,మే12: తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామ న్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు,

వివరాలు 2లో



న్యూఢిల్లీ,మే 12: పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై

వివరాలు 2లో

# ఖబర్దార్ పాక్... చీల్చి చెండాడుతాం

- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే...ఇలాగే సమాధానం ఇస్తాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం



# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 12: పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో

వివరాలు 2లో

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- భాషను మార్చుకోవాలసి సూచన



/హైరాబాద్,మే12:మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడు తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపో తుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల

వివరాలు 2లో

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
- పాక్లోఓ పౌరులకు నష్టం కలగుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి



న్యూఢిల్లీ, మే 12: పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయ వంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరు లకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని

వివరాలు 2లో

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో
- లక్షా 75 వేల ఎకరాలను కుదవ బెట్టే యత్నంలో సిఎం
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



/హైరాబాద్,మే12: తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడు దల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌర వాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీ లో 1.75 లక్షల ఎకరాలను

వివరాలు 2లో



# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

/హైరాబాద్,మే12: ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులుతో రాష్ట్రంలో వర్షాలు కురు స్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాత, రాజన్న, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైద రాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సంగారెడ్డి, మెద క్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులా oబ గద్వాల్ జిల్లాల్లో గంటలకు 40-50 కిలోమీటర్ల ఈదురుగాలులతో వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

- ఒకరి స్రిృప్టు మరొకరు చదువుతారు
- వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



/ఖమ్మం,మే12: బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్రిృప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

## - భారత్ కూల్చివేతపై పాక్ స్పందన

/ఇస్లామాబాద్, మే 12: ఆపరేషన్ సిందూర్ ÷-లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామ న్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధు నిక పర్యావరణ వ్యవస్థలను రూపొందిం చడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్ని జెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ-దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచే స్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్ర స్థానంలో ఉందన్నారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వ్యాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ-ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా



అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం

# ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుఒకనే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజాన్నన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷-టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలిసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు- ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)




ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయుసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయుసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. బహుళ ఆయుధ వ్యవ స్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైత ం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలి గామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించామన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో

# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ- 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు-, డ్రోన్ -టె-క్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటు-న్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు- ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, -టె-లీ-ఎడ్యుకేషన్, -టె-లీ-మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్-1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)




కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్ధిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్సేంజ్‌లో తాకట్టు- పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్సేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీ-జీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు. తులం బంగారం ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయలేదని, ఏమీ చేయలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గతంలో చేసిన అప్పులకు కేవలం రూ. 80 వేల కోట్లు మాత్రమే ఈ ప్రభుత్వం తిరిగి చెల్లించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు.నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం

# వెదురుకుప్పం ఎంపీడీవో గా లక్కెపోగు పురుషోత్తం మాస్టారు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలం స్థానిక ఇందిరానగర్ కి చెందిన లక్కెపోగు పురుషోత్తం పంచాయతీరాజ్ శాఖలో ఇటీవల జరిగిన పదోన్నతులులో భాగంగా చిత్తూరు జిల్లా వెదురకుప్పం డిప్యూటీ ఎంపీడీవో(ఈవోపిఆర్ డి)గా పనిచేయుచున్న ఎల్ పురుషోత్తం ఎంపీడీఓ గా పదోన్నతి పొంది అదే మండలం వెదురుకుప్పం నందు జాయిన్ అయినారు.పురుషోత్తం గతంలో ఉమ్మడి కృష్ణా జిల్లా విస్సన్నపేట ప్రభుత్వ కళాశాల నందు 1993 నుండి ఒకేషనల్ కోర్స్ సివిల్(సి టి) అధ్యాపకునిగా 28 సంవత్సరాలు సుదీర్ఘంగా పని చేసి వందలాది మంది విద్యార్థులను తనకున్న అపారమైన జ్ఞాన సంపదతో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ది జనరల్ నాలెడ్జి మాస్టర్ గా పేరొందినారు ఒక వైపు ఆధ్యాపకునిగా కొనసాగుతూ,గ్రూప్స్ వ్రాసి 2021 అక్టోబర్ 4న ఈవోపిఆర్డి గా చిత్తూరు జిల్లా వెదురు కుప్పం నందు భాద్యతలు తీసుకోవటం జరిగింది ఇంత తక్కువ కాలంలోనే ఎంపీడీఓ గా పదోన్నతి పొందిన లక్కెపోగు పురుషోత్తంను వారి కుటుంబ సభ్యులుతోపాటు,బంధుమిత్రులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు అభిమానులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు.

# సత్యం కరుణ మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకం



**హన్మకొండ జిల్లా:** గౌతమ బుద్ధ పౌర్ణమి సందర్భంగా హన్మకొండ అంబేద్కర్ సెంటర్ నందు గల గౌతమ బుద్ధ విగ్రహాన్ని పూలమాల వేసి ఆయన మానవాళికి ప్రబోధించిన బోధనలను ఆయన బుద్ధుడు నడిచిన సత్యం కరుణ మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకమున్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు... అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-...సమానత్వం, ప్రేమ, దయ, సహనం భోధించిన గౌతమ బుద్ధుడు నడిచిన సత్యం కరుణ మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకం... మానవాళికి శాంతి, సత్యం, అహింస, ధర్మ సిద్ధాంతాన్ని ప్రబోధించిన మహనీయుడు అని కొనియాడారు.. బుద్ధ భగవానుని బోధనలు, అనుసరించిన అహింస, ప్రేమ, కరుణ మార్గాలు నేటి సమాజానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు...

## నూతనంగా నిర్మించిన రామాలయం గుడిని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క





**మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామములో మితంగా నిర్మించిన రామాలయం గుడి ని ప్రారంభించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాములవారి దీవెనలు రాష్ట్ర ప్రజల మీద ఉండాలని అదే విధంగా ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉండాలని రాష్ట్ర ప్రజలలు పచ్చని పంట పొలాలతో సుఖ సంతోషాలతో ఉండాలని రాముల వారిని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు

**- నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ...**
**- ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం....**
**- ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా మంగపేట మండలం**
రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు.
సోమవారం మంగపేట మండలం శనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు.
గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.
ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చొరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు.
వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

### సిపిఆర్వో ఆయోధ్యరెడ్డికి అవకాశం

**హైదరాబాద్,మే12:** ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఆలస్యంపై సుప్రీంకోర్టు 2025 జనవరిలో ఆందోళన వ్యక్తం చేసి, నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చే సేందుకు ఎంపిక చేసిన వారి జాబితాను రాష్ట్ర సర్కారు రాజ్‌భవన్‌కు పంపింది. రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కమిషనర్లను ప్రభుత్వం నియమించింది.

# ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అవమానం

### సెల్ఫీ వీడియోతో ఆత్మహత్య చేసుకున్న యువతి

**విజయవాడ,మే12:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో అబ్బూరి మాధురీ అనే మహిళ ఆత్మహత్య కలకలం రేపుతోంది.. సూసైడ్ కు ముందు సెల్ఫీ వీడియో రికార్డు చేసి మాధురి.. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు వెల్లడించింది.. చందర్లపాడు మండలం సంగళ్లపాలెంలో అబ్బూరి మాధురి.. తన కుటుంబంతో కలిసి ఉంటుంది.. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లగా ఫీల్డ్ అసిస్టెంట్ మైలా రవితేజ అవమానించటంతో మనస్తాపంతో సూసైడ్ చేసుకుంటున్నానని.. తన సూసైడ్ కు రవితేజ కారణమని.. అతడిపై చర్యలు తీసుకోవాలని.. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను తన సెల్ఫీ వీడియోలో మాధురి కోరింది.. ఆ తర్వాత పురుగుల మందు తాగటంతో మాధురి మృతి చెందింది. సూసైడ్ కు ముందు మాధురి మాట్లాడిన సెల్ఫీ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.

# సిఎం రేవంత్‌పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

### మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భాషను మార్చుకోవాలసి సూచన

**హైదరాబాద్,మే12:** మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

# నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

**విజయవాడ,మే12:** మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు- చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు.

# హరీష్ రావు, కవితలను సాగనంపే యత్నం

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే12:**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు- దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీ-ఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మరణించిన మిత్రుని కుటుంబానికి 10,700/- రూపాయల ఆర్థిక సహాయం



**ములుగు ప్రతినిధి మే 12** ఏటూరునాగారం గ్రామం, మండలం, ములుగు జిల్లాకు చెందిన మిత్రుడు కప్ప వెంకన్న ఇటీవల అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. వీరిది చాలా పేద కుటుంబం. రోజు కూలి పనికి వెళ్తారు. భార్య, ఇద్దరు పిల్లలు. అమ్మాయి ఏడవ తరగతి చదువుతోంది. అబ్బాయి ఐదవ తరగతి చదువుతున్నాడు. వాళ్లకు పొలం లేదు. ఎటువంటి ఆస్తులు లేవు. ఇల్లు కూడా సరిగా లేదు. అతడి దశదినకర్మ మరియు ఇతర కార్యక్రమాల కోసం డబ్బులు లేక వారి కుటుంబ సభ్యులు దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు, దాతలు మరియు చేయూత ఫౌండేషన్ సభ్యుల సహకారంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము ? 10,700/- రూపాయల ఆర్థిక సహాయం గాడిచర్ల రాజశేఖర్ మరియు ఇతర మిత్రుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గాడిచర్ల రాజశేఖర్, శ్రీరాం రాజ్ కుమార్, నూతి నరేష్, మంతెన బ్రహ్మం, బూర సునీల్ కుమార్, గడ్డం సతీష్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్, వి.రమేష్, సతీష్ కుమార్ కొమురవెల్లి, బోయిన పవన్ కుమార్ యాదవ్, బాలసాని లవన్ కుమార్, మరియాల శేఖర్, లొటపేటల సర్వేష్, లిక్కి రాజేంద్రప్రసాద్, మడిగేల సురేష్, అలువాల కిరణ్ కుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

### ములుగు జిల్లా నియోజకవర్గ కన్వీనర్ గా ములుగు మండలం కాశిందేవపేట గ్రామానికి చెందిన గుండాల రఘు



**ములుగు ప్రతినిధి మే 12** నిన్న హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల ఎంపిక కోసం హైదరాబాదులోనీ స్వర్ణలోక్ కాంప్లెక్స్ లో పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో 33 జిల్లాల నియోజకవర్గాల కన్వీనర్లు ఎంపిక కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు సి హెచ్ అవిలయ్యఅధ్యక్షతన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల కు నియామక పత్రాలు అందజేసి వారిని గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి మండల కమిటీలను ఎంపిక చేయాలని పిలుపునిచ్చారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం ఈ కమిటీలు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ గా గుండాల రఘు ని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది నాకు రాష్ట్ర కమిటీ ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య ప్రధాన కార్యదర్శి నాగరాజు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య కి ములుగు జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దికొండ కాంతారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు జనగాం రవీందర్ దులగొండ సాంబశివరావు గంగిలి భరత్ తదితరులు పాల్గొన్నారు

# ఈటల రాజేందర్ ముక్కు నేలకు రాయడం మర్చిపోయారు

### సీఎం, ప్రభుత్వంపై ఆయన మాటలు అభ్యంతరకరం.



**కూకట్ పల్లి : మే 12**
పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడుతున్న భాష సరైనది కాదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఈటెల రాజేందర్ ను టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కెసిఆర్ మెడలపట్టి పార్టీ నుండి గెంటివేసినా సంగతి ఆయన మర్చిపోయినట్టున్నారు. పేద ప్రజల అసైన్డ్ భూములను తాను ఆక్రమించలేదని, ఒక్క ఇంచ అసైన్డ్ భూమి తాను తీసుకున్న నేలకు నా ముక్కును రాస్తానని ప్రగల్భాలు పలికిన ఆయన , అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ముక్కు ఎందుకు నేలకు రాయడం మరిచిపోయారో ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయన వాడుతున్న భాషను ఎవరు ఇష్టపడడం లేదని, కేవలం ఆయన ఉనికి కోసం మాత్రమే అలాంటి భాషను వాడి నవ్వులు పాలవుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సత్యం శ్రీరంగం చేరుకుంటున్నారు. ఆయన మాట్లాడే భాష ఆయనకు ఎలాంటి హుందాతనాన్ని కల్పించడం లేదని, ఆయన వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బ తినే పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. రాజకీయంగా సిద్ధాంతాలు వేరు ఉన్నప్పటికీ రాజకీయ నాయకులు వాడే భాషను సక్రమంగా ఉండాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు ఈటెల రాజేందర్ కు బుద్ధి చెప్పే సమయం రానున్నదని హెచ్చరించారు.

## చారిత్రాత్మకమైన సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా రామప్ప పర్యటనకు మిస్ వరల్డ్ -2025 పోటీల్లో పాల్గొనే సుందరి మణులు వస్తున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా పకడ్బందీ ఏర్పాట్లు

### ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు.



**ములుగు ప్రతినిధి మే 12**
ఈ మేరకు తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలనీ, అలాగే రూట్ మ్యాప్ ప్రకారం ఈ ప్రాంతాలను క్షుణ్ణంగా పోలీసు బృందాలు తనిఖీలు చేయాలని పేర్కొన్నారు.
మిస్ వరల్డ్ -2025 సుందరిమణు లు ఈ నెల 14వ తేదీన రామప్ప ఆలయం సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం ఈ మేరకు వారికి చేపట్టే ఏర్పాట్లపై జిల్లా ఉన్నత అధికారులతో ఎస్పీ శబరిష, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 తేదిన మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దాదాపు 35 మంది సుందరి మణులు హైదరాబాద్ నుంచి తెలంగాణ జరూర్ ఆనా.. అనే టైటిల్ తో రూపొందించిన ఏసీ బస్సులో రామప్పకు నేరుగా చేరుకుంటారని తెలిపారు. రామప్ప సందర్శించే సుందరిమణులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు. వారికి ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు దగ్గరుండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. ఆయా విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిం చాలని సూచించారు. అధికారులు బాధ్యతయుతంగా తమకు అప్పగించిన విధులను సమర్థవం తంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి సుందరిమణుల పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. వారి పర్యటన సందర్భంగా చేపట్టిన అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. రామప్ప ఆలయ సందర్శన ప్రపంచ సుందరి మణులకు ఒక తీపి జ్ఞాపకం గా ఉండాలని, ఆ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సుందరిమణులు అబ్బురపడేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు.అధికారులు తమకు కేటాయించి సీట్ల లో ముందు గానే కూర్చోవాలని అన్నారు.

## మూడోసారి జాతరకు వచ్చా... మంత్రి సీతక్క సహకారంతో నాంచారమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా...

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...
### - నాంచారమ్మకు ప్రత్యేక పూజలు...





**వెంకటాపూర్ మే 12** మొదటిసారి ఎన్నికలకు ముందు నాంచారమ్మ జాతరకు వచ్చానని, నాంచారమ్మ ఆశీస్సులతో గెలిచాక రెండోసారి వచ్చానని, వరుసగా మూడో ఏడాది నాంచారమ్మను దర్శించుకుంటున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని రామాంజాపూర్ నాంచారమ్మ జాతరకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం సత్యనారాయణరావు మాట్లాడారు. నాంచారమ్మ తల్లి ఎరుకల జాతికే కాకుండా యావత్తు ప్రజలందరి కూడా ఆశీస్సులు అందిస్తుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కతనతో ఫోన్లో మాట్లాడారని, అదిలాబాదులో అంబేద్కర్ స్టాచ్యూ , ప్రభుత్వ కార్యక్రమాలు ఉండడంతో రాలేకపోయారని, రోడ్డు, దేవాలయం అభివృద్ధి చేద్దాం మీరు తప్పకుండా పోయి రావాలని నాతో మాట్లాడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పురాతనమైనటువంటి దేవాలయాలకు ఊతమిచ్చే విధంగా పనిచేస్తుందన్నారు. నాంచారమ్మ దేవాలయం అభివృద్ధి చేసేటువంటి శక్తిని ఇంకా మాకు ఇవ్వాలని, అదేవిధంగా నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర ప్రజలు కూడా సుఖ సంతోషాలతో ఉండే విధంగా తల్లి ఆశీస్సులు ఉండాలని నేను మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం భూపాలపల్లి నాయకుడు కేతిరి సుభాష్ , ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి నాయకులు పల్లకొండ భాస్కర్, బైరెడ్డి భగవాన్ రెడ్డి, బుర్ర సమ్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల ఆత్మగౌరవం కోసమే వచ్చా...

- నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తా...
- కేసీఆర్ నేతృత్వంలో పేదలకు సంక్షేమ ఫలాలు...
- తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- నాంచారమ్మకు ప్రత్యేక పూజలు...






**వెంకటాపూర్ మే 12.** ఎరుకల ఆత్మగౌరవం కోసమే హైదరాబాద్ నుంచి ఇంత దూరం వచ్చానని, నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని, మరింత రెట్టింపు ఉత్సాహంతో ఉత్సవాలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మండలంలోని రామాంజాపూర్ గ్రామపంచాయతీ పరిధి పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆధ్వర్యంలో ఎరుకల సంఘం నాయకులు టిఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల కవితకు సాదరంగా స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం కవిత మాట్లాడారు. ఎరుకల ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం, మన సంస్కృతి ఇది అని చెప్పుకోవడం కోసం ఇవాళ ఇక్కడి కార్యక్రమం జరుగుతుందన్నారు. సంస్కృతిని రక్షించుకోవాలని, ఉత్సవాలకు ప్రభుత్వం కూడా చేయూతనందించాలని కోరారు. ములుగు నుంచి మంత్రి సీతక్క ఉన్నారు కాబట్టి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిందిగా కోరుతునాన్నని అన్నారు. ఇదివరకు చందులాల్ , సత్యవతి రాథోడ్ పనిచేసినప్పుడు అందరు కూడా శ్రద్ధ పెట్టి ఈ ఉత్సవాలకు చేయూత అందించారని అన్నారు.
ఎరుకల కులస్తులు వెనుకబడి ఉన్నారని, వీరికి ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి అనేక కార్యక్రమాలు ఇదివరకు పెద్దలు కేసీఆర్ నేతృత్వంలో చేపట్టడం జరిగిందనీ ,ఎరుకల ఎంటర్ప్రియన్స్ స్కీన్ స్కీమ్ అని చెప్పి చాలా పెద్ద ఎత్తున ఎరుకల నుంచి పారిశ్రామికవేత్తలు రావాలని చెప్పి కేసిఆర్ ఆలోచన విధానంతోనే మంచి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అటువంటి కార్యక్రమాలు ఏ పార్టీ అధికారంలో ఉన్నాసరే కమ్యూనిటీస్ డెవలప్మెంట్ ఆగకుండా ప్రభుత్వాలు పనిచేయాలని రిక్వెస్ట్ చేస్తున్నానన్నారు. ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఇలాగే జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, మాజీ జెడ్పీటీసీ రుద్రమదేవి అశోక్, మల్క రమేష్, ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాటి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, నాయకులు ఆనంద్, కేంసారం నాగులు, సురేష్, రవి, నరేష్, ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి నాయకులు పల్లకొండ భాస్కర్, ఎలకుర్తి సురేష్, కేతిరి సారయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 13 మే 2025



## 'యుద్ధం రొమాంటిక్ గా ఉండదు'మాజీ ఆర్మీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:**గత కొన్ని రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు భా రత్ - పాక్ మధ్య నెలకొన్న వేళ.. వాటిని తగ్గించేందుకు ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయంలో పాక్ లో పరిస్థితి సంగతి కాసేపు పక్కనపెడితే... భారత్ లో మాత్రం తీవ్ర వ్యతిరేకత వస్తోంది! ఇంకా ఎంతకాలం ఇలా అమాయకులైన పౌరులను (పాక్) ఉగ్రవాదులకు బలిద్దాం అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి.అయితే... ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదు.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ సహా, ఉగ్రవాదులను భారత్ కు అప్పగించడం మినహా పాకిస్థాన్ తో ఇంక మాట్లాడటానికి ఏమీ లేదు అనే కామెంట్లు భారత ప్రభుత్వ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఈ సమయంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేశారు.అవును... భారత్-పాక్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణకు వ్యతిరేకత ఎదురవుతున్న వేళ భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే స్పందించారు. ఇందులో భాగంగా.. యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదని.. యుద్ధం రొమాంటిక్ గా ఉండదని.. ఎన్నో కుటుంబాలు తమ వారిని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.తాజాగా పూణెలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నరవణే... యుద్ధం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే పౌరుల పరిస్థితి దారుణంగా ఉంటుందని.. షెల్లింగ్ ను చూడగానే చిన్న పిల్లొ సైతం రాత్రి పూట సురక్షిత ప్రాంతాలకు పరుగెత్తాల్సి వస్తుందని.. ఈ పరిస్థితుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోతే ఆ ఆవేదన తరతరాలు వెంటాడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా... ఇప్పుడు పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని చాలా మంది ప్రశ్నిస్తున్నారని.. సైన్యంలో పని చేసిన వ్యక్తిగా తాను యుద్ధానికి వెళ్లేందుకు సిద్ధమే కానీ.. దౌత్యాన్ని తొలి అవకాశంగా ఎంచుకోవాలని.. ప్రధాని నరేంద్ర మోడీ ఇది యుద్ధాల శకం కాదని చెప్పారని చెప్పుకొచ్చారు.ఈ నేపథ్యంలోనే యుద్ధం అంత రొమాంటిక్ గా ఉండదని.. ఇదేమీ బాలీవుడ్ సినిమా కాదని.. చాలా తీవ్రమైన అంశమని.. అది మనం ఎంచుకునే చివరి ఆప్షన్ అయ్యి ఉండాలని.. చర్చలతోనే సమస్యలు పరిష్కరించుకోవాలని భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే తెలిపారు.

## భారత్ కొట్టిన దెబ్బలు చూపిస్తున్న పాక్ పెద్దగా తగలలేదంటూ కవరింగ్



**న్యూఢిల్లీ:**ఆపరేషన్ సిందూర్ లో పాక్ ను ఏ విధంగా వణికించిందీ చెబుతూ.. భారత్ సాధించిన విజయాలను మన సైన్యం వెల్లడించింది. ఇందులో భాగంగా... పాక్ విమానాలను నేల కూల్చామని తెలిపింది. అసలు ఆ యుద్ధ విమా నాలు భారత సరిహద్దు లోపలికే రానివ్వకుండా నిరోధించడం వల్ల వాటి శకలాలు తమ దగ్గర లేవని తెలిపింది.ఇదే సమయలో... ఎన్ని యుద్ధ విమానాలను కాల్చామనే విషయంలో సంఖ్య చెప్పలేం కానీ.. కచ్చితంగా కూల్చామని మాత్రం చెప్పగలమని తెలిపింది. ఈ మేరకు ఎయిర్ మార్షల్ ఎ.కే. భారతి ఈ విషయాలను ఆదివారం మీడియా ముందు వెల్లడించారు. అయితే... ఈ విషయంలో మొదటి నుంచీ తామే భారత యుద్ధ విమానాలు కూల్చామని చేసుకున్న పాక్.. తాజాగా ఒప్పుకుంది!అవును... ఆపరేషన్ సిందూర్ లో పాకిస్థాన్ కు భారీ నష్టం కలిగించామని.. ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన అనంతరం తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. ఇందులో భాగంగా.. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట నిజమేనని అంగీకరించింది. అయితే... అది స్వల్పమేనని చెప్పడం గమనార్హం.పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్ ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి ప్రెస్ మీట్ పెట్టారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన... భారత్ లో జరిగిన సైనిక ఘర్షణల్లో పాక్ వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు.యుద్ధ విమానానం ధ్వంసం అవ్వడం ఏమిటి.. పైగా అది స్వల్పంగా ఉండటం ఏమిటనే సంగతి కాసేపు పక్కనపెడితే... ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై మాత్రం ఆయన పూర్తి వివరాలు వెల్లడించలేదు! ఏది ఏమైనా... భారత్ కొట్టిన ఒక్కో దెబ్బనూ చూపించుకుంటున్న పాక్.. పైగా అందులో కూడా స్వల్పం, కొంచమే అని ప్రిస్టేజ్ కి పోతుందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

## ఆపరేషన్ సిందూర్ పై లేటెస్ట్ బ్రీఫింగ్



**న్యూఢిల్లీ:**ఆపరేషన్ సిందూర్ పై రక్షణశాఖ అధికారులు వరుసగా బ్రీఫింగ్ ఇస్తున్న సంగతి తెలిసిందే! కారణం ఏదైనప్పటికీ ఆపరేషన్ సిందూర్ కు సంబంధించిన ప్రతీ విషయాన్ని వీలైనంత క్షుణ్ణంగా మీడియాకు వివరిస్తున్నారు! ఈ నేపథ్యంలో సోమవారం మరోసారి ఆర్మీ అధికారులు మీడియా ముందుకు వచ్చారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులపైనే తమ పోరు అని అపరేషన్ సిందూర్ పై బ్రీఫింగ్ ఇచ్చారు.అవును... మే7న ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జరిపిన దాడుల్లో ఉగ్రస్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా... పాకిస్థాన్ పై దాడుల వీడియోలను రక్షణ శాఖ అధికారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా... పాక్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని.. ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలుచుకున్నాయని పేర్కొన్నారు.దీంతో.. భారత సైన్యం దీటుగా సమధానం ఇచ్చిందని చెప్పారు. ఇక పాక్ దాడుల సమయంలో ప్రధానంగా భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని.. వారి ఆటలు సాగనివ్వలేదని అన్నారు. ఈ క్రమంలోనే.. రహీమ్ యార్ ఖాన్, నూర్ ఖాన్ ఎయిర్ బేస్ లపై ఆర్మీ చేసిన దాడి దృశ్యాలు, అనంతరం ఆ ప్రాంత పరిస్థితులకు సంబంధించిన వీడియోలు చూపించారు.ఈ సందర్భంగా స్పందించిన ఆర్మీ ఉన్నతాధికారులు.. పాకిస్థాన్, పీవోకే ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేశామని.. ఉగ్రవాదులు, వారి శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామని తెలిపారు. ఇక పాక్ దాడుల విషయంలో... అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థతో పాక్ డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలను తిప్పికొట్టామని అన్నారు. ఈ క్రమంలో సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం రాకుండా చూశామని తెలిపారు.ఇదే సమయంలో.. పాక్ వినియోగించిన చైనా తయారు చేసిన పీఎల్-15 క్షిపణిని నేలకూల్చామని.. పాకిస్థాన్ చెందిన డ్రోన్లు, మిస్సైళ్లను కూల్చివేశామని భారత ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ క్రమంలో నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాకిస్థాన్ డ్రోన్లను గుర్తించగలిగామని వెల్లడించారు.

## అమెరికా-చైనా వాణిజ్య యుద్ధానికి బ్రేక్



**అమెరికా:**ప్రపంచ దేశాలకు, స్టాక్ మార్కెట్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన అమెరికా మరియు చైనా మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం తాత్కాలి కంగా సద్దుమణిగింది. ఇరు దేశాలు పోటా పోటీగా విధించుకున్న దిగుమతి సుంకాలను (టారిఫ్‌లను) తాత్కాలికంగా తగ్గించుకోవడానికి ఒక కీలక అవగాహనకు వచ్చాయి. స్విట్జర్లాండ్ వేదికగా జరిగిన వాణిజ్య చర్చల్లో భాగంగా ఈ నిర్ణయం వెలువడింది.గత కొంతకాలంగా, వివిధ భాగస్వామ్య దేశాలపై ప్రతీకార సుంకాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై భారీగా టారిఫ్‌లు విధించారు. దీనికి ప్రతిగా చైనా కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు పెంచుతూ వాణిజ్య యుద్ధానికి దిగింది. ఈ క్రమంలో ఉద్రిక్తతలు తీవ్రమై, అమెరికా చైనా ఉత్పత్తులపై తన టారిఫ్‌లను 145 శాతానికి పెంచగా, చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఈ పరిణామం ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుదేలు చేయడమే కాకుండా, ప్రపంచ ఆర్థిక మాంద్యం భయాలను కూడా సృష్టించింది.ఈ నేపథ్యంలో, ఉద్రిక్తతలను తగ్గించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే లక్ష్యంతో అమెరికా - చైనా ప్రతినిధులు స్విట్జర్లాండ్ వేదికగా వాణిజ్య చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా టారిఫ్‌లను తాత్కాలికంగా వాయిదా వేయడంతో పాటు, వాటిని తగ్గించాలని నిర్ణయించారు. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ ఒప్పందం 90 రోజుల పాటు అమల్లో ఉంటుంది. ఈ కాలంలో ఇరు దేశాలు తమ టారిఫ్‌లను గణనీయంగా తగ్గిస్తాయి.చైనా: అమెరికా దిగుమతులపై చైనా తన సుంకాలను ప్రస్తుతం ఉన్న 125 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తుంది. ఇది 115 శాతం పాయింట్ల తగ్గింపు.అమెరికా: చైనా దిగుమతులపై అమెరికా తన సుంకాలను ప్రస్తుతం తగ్గిస్తుంది.

# దేవినేని ఉమా...ఇలా అయిందేంటి చెప్మా

**అమరావతి:**దేవినేని ఉమా మహేశ్వరరావు కరడు కట్టిన తెలుగుదేశం నాయకుడు. పార్టీని పసుపు జెండాను తనలో పూర్తిగా ఆవాహన చేసుకున్న వారు. పార్టీ కోసం ప్రాణం ఇస్తారు ఆయన రాజకీయం అక్షరాలా మూడు దశాబ్దాలకు చేరుకుంది. ఆయన రాజకీయాల్లోకి అనూహ్యంగా వచ్చారు.

ఆయన అన్న దేవినేని వెంకటరమణ మొదట టీడీపీ ఎమ్మెల్యేగా ఉండేవారు. ఆయనకు చంద్రబాబు కేబినెట్ లో ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా కీలక హోదా ఇచ్చారు. అయితే ఒక రైలు ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో తమ్ముడుగా ఉమా రాజకీయ వారసత్వాన్ని అందుకున్నారు. ఇక 1999లో తొలిసారి నందిగామ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఉమా ఆ తరువాత 2004లో అదే సీటు నుంచి ఎమ్మెల్యే అయ్యారు.ఇక నందిగామా రిజర్వుడు సీటు కావడంతో ఆయన 2009లో మైలవరానికి షిఫ్ట్ అయ్యారు. 2009లో ఆయన అక్కడ నుంచి గెలిచారు. ఇక 2014లో మరోసారి గెలిచి ఏపీలో విభజన తరువాత ఏర్పడిన బాబు సర్కార్ లో కీలకమైన జలవనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.ఇలా నాలుగు సార్లు వరసగా గెలిచిన దేవినేని ఉమా 2019లో మాత్రం మైలవరం నుంచి ఓటమి పాలు అయ్యారు. 2024 లో మాత్రం ఆయనకు




ఆ సీటు దక్కలేదు. వైసీపీ నుంచి టీడీపీలోకి జంప్ చేసిన వసంత కృష్ణ ప్రసాద్ ఆఖరి నిముషంలో అలా వచ్చి దక్కించుకున్నారు. ఆ సమయంలో దేవినేని ఉమాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు.

కానీ కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఆయనకు మాత్రం ఏ పదవీ దక్కలేదు. ఇప్పటికి బాగానే ఎమ్మెల్సీ పదవులు భర్తీ చేశారు. కానీ ఉమాకు మాత్రం పదవి అంటూ రాలేదు. దాంతో ఆయన వర్గం నిరాశలో ఉంది. ఉమా అయితే చంద్రబాబుకు అత్యంత సన్నిహిత నేత. ఇటీవల ఆయన కుమారుడి పెళ్ళికి మంత్రి నారా లోకేష్ తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు.అంతలా పార్టీలో అందరితోనూ మంచి సంబంధాలు ఉన్నా ఉమాకు పదవి దక్కక పోవడం ఎందుకు అంటే కుల సమీకరణలే అడ్డుగా ఉన్నాయని అటున్నారు. కమ్మ సామాజిక వర్గంలో చాలా మంది పోటీలో ఉన్నారు. క్రిష్ణా గుంటూరులలో నేతల మధ్య బాగా పోటీ ఉంది. దాంతో ఉమాకు అదే ప్రతిబంధకంగా ఉంది. అయితే చంద్రాబు లోకేష్ బాబుల వల్ల తనకు ఏదో నాటికి మంచి పదవి దక్కుతుందని ఉమా భావిస్తున్నారు.అయితే సామాజిక సమతూకాన్ని పూర్తిగా అమలు చేసుకుంటూ రావడంతో పొత్తులలో కొన్ని పదవులు మిత్రులకు ఇస్తూ పోవడం క్రిష్ణా జిల్లాలో బలమైన పోటీ ఉండడంతో ఉమాకు ఈ టెర్మ్ లో ఏదైనా పదవి దక్కుతుందా అన్నది అంతా ఆలోచిస్తున్నారు. ఆరు పదుల వయసు దాటిన ఉమా ఇపుడు కీలక దశలో రాజకీయంగా ఉన్నారు 2029 ఎన్నికల నాటికి ఆయనకు సీనియర్ గా టికెట్ ఇస్తారా లేదా అన్నది మరో చర్చగా ఉంది. ఏది ఏమైనా ఉమా రాజకీయం కృష్ణా తీరంలో ఏ మలుపు తిరుగుతుందో అన్న చర్చ అయితే అంతటా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## పాక్ ర్యాలీలో అఫ్రీదీ హల్ చల్ ధావన్ ట్వీట్ గుర్తు చేస్తున్న నెటిజన్లు




**న్యూఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కారణంగా... భారత్ - పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి భారత్ చేతిలో పాక్ కు పరాజయం తప్పదని.. అయితే, ఈసారి మాత్రం 1971 రేంజ్ కు మించి ఉంటుందనే చర్చ జరిగింది. అయితే సడన్ గా అన్నట్లుగా సీజ్ ఫైర్ ప్రకటన వచ్చింది.ఇందులో భాగంగా... భారత్ - పాక్ కంటే ముందు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని ప్రపంచానికి చెప్పారు. దీనిపై భారత్ లో జరుగుతున్న రచ్చ సంగతి అలా ఉంటే... పాకిస్థాన్ ను ట్రంప్ కాపాడేశారనే కామెంట్లు మాత్రం వినిపించాయి. అయితే.. పాకిస్థాన్ ప్రధాని మాత్రం భారత్ పై చారిత్రక విజయం సాధించినట్లు చెప్పుకున్నారు.దీంతో... పాకిస్థాన్ ప్రజలు సంబరాలకు దిగారు. ఇందులో భాగంగా.. ఏకే 47 తుపాకులు, రాకెట్ లాంచర్లు పట్టుకుని వీధుల్లోకి వచ్చారు. పాక్ కు అనుకూలంగా, భారత్ కు వ్యతిరేకంగా నినాదాలు మొదలుపెట్టారని తెలుస్తోంది. వీటికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి. వీరికోసమా ట్రంప్ మధ్యవర్తిత్వం చేసిందనే కామెంట్లు వినిపించాయి.సీజ్ ఫైర్ వల్ల భారత్ పై పాకిస్థాన్ చారిత్రక విజయం సాధించడం సంగతేమో కానీ... భారతదేశానికి మాత్రం ట్రంప్ చారిత్రక ద్రోహం చేశారనే మాటలు వినిపించాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ సంబరాల్లో, సంబర ర్యాలీల్లో తాజాగా క్రికెటర్ షాహీద్ అఫ్రీది కనిపించారు. దీంతో.. నెట్టింట రచ్చ మరింత వేడెక్కింది!అవును... కాల్పుల విరమణ తర్వాత పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ రోడ్లపై భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జీపులో ర్యాలీగా వెళ్తూ అఫ్రీదీ ప్రజలకు అభివాదం చేస్తున్నాడు. ఆ సమయంలో అతడు ఆర్మీ తరహా టీ-షర్ట్ ధరించి ఉన్నాడు! రోడ్లపై హల్ చల్ చేస్తున్నాడు.

దీంతో.. సోషల్ మీడియాలో నెటిజన్లు మండిపడుతున్నారు. పాకిస్థాన్ కు మళ్లీ నోరెత్తకుండా బుద్ధి చెప్పే అవకాశం దొరికినా భారత్ వదులుకుందనే చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. ఎవరు ఏమనుకున్నా.. కాల్పులు విరమించి, చర్చలకు సిద్ధమవ్వడం మాత్రం చాలా మంది సగటు భారతీయులకు అసంతృప్తి కలిగించనేది వాస్తవం అనేది నెటిజన్ల మాటగా ఉంది.కాగా... ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై స్పందించిన షాహిద్ అఫ్రీదీ... "ఈ దాడిని భారత సైన్యం ఎందుకు అడ్డుకోలేకపోయింది?" అంటూ వంకరగా స్పందించిన సంగతి తెలిసిందే. దీనిపై నెట్టింట తీవ్ర ఆగ్రహం వ్యక్తం అయ్యింది. ఈ సమయంలో శిఖర్ ధావన్ ఎంట్రీ ఇచ్చాడు. అఫ్రీద్ స్పిన్ ను బాది బాది వదిలినట్లు కౌంటర్ ఇచ్చాడు.ఇందులో భాగంగా... మేము మీ దేశాన్ని కార్గిల్ యుద్ధంలో ఓడించాం.. అది మర్చిపోయారా? ఇప్పటికే మీరు దారుణంగా పతనమయ్యారు. ఇంకా ఎంత దాకా దిగజారతారు? ఇలాంటి చెత్త వ్యాఖ్యలు చేయడంమాని.. మీ దేశ పరిస్థితిని మెరుగుపర్చుకోవడంపై దృష్టిపెట్టండి అని చురకలతో సూచించాడు.

## 140 మీటర్లు.. 8 వరసలు దేశంలోనే అతిపెద్ద ఔటర్ రింగ్ రోడ్డు

**అమరావతి:**రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజధాని నగరం చుట్టూ ఔటర్ రింగు రోడ్డు నిర్మించాలని భావిస్తున్న ప్రభుత్వం.. దేశంలో ఎక్కడా లేనట్లు 140 మీటర్ల వెడల్పుతో అతిపెద్ద రోడ్డు నిర్మించాలని ప్లాన్ చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఈ ప్రతిపాదనపై కేంద్రంతో చర్చిస్తున్న ప్రభుత్వ పెద్దలు తాజాగా కేంద్ర సర్కారును ఒప్పించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకోసం అయ్యే వ్యయంలో సగం రాష్ట్రం భరించేలా కేంద్రంతో అవగాహన కుదిరినట్లు చెబుతున్నారు.దేశానికే రోల్ మోడల్ గా అమరావతిని నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్న విషయం తెలిసిందే. ఏపీ ప్రజల కలల రాజధానిలో భవిష్యత్తు తరాలకు కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాజధానిలో మౌలిక వసతుల కల్పనతోపాటు దేశంలోని మిగిలిన నగరాలకు దీటుగా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



ఇందులోభాగంగా రాజధానికే మణిహారంగా చెప్పుకునే ఔటర్ రింగురోడ్డు విస్తీర్ణాన్ని 70 మీటర్ల నుంచి 140 మీటర్లకు విస్తరించారు.అమరావతి రింగు రోడ్డు ద్వారా రాజధానితోపాటు గుంటూరు, విజయవాడ నగరాలను అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనివల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోవడంతోపాటు గుంటూరు, విజయవాడ నగరాలపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని అంచనా వేస్తోంది. అయితే ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న 70 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి మాత్రమే వీలవుతుంది. అయితే పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా జాతీయ రహదారులను ఆరు, ఎనిమిది వరుసలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాజధాని ఔటర్ రింగురోడ్డును సైతం 140 మీటర్లకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి రింగురోడ్డు వెడల్పు పెంచాలనే నిర్ణయాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీతో ఈ విషయమై పలు దపాలుగా చర్చించారు. అయితే గతంలో అనుమతించిన 70 మీటర్ల మేరకు తాము భూ సేకరణకు నిధులు ఇవ్వగలమని, మరో 70 మీటర్లకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే 140 మీటర్ల మేర 8 వరుస రహదారి నిర్మాణానికి అభ్యంతరం లేదని కేంద్రం చెప్పిందని అంటున్నారు. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంతో అమరావతి ఔటర్ రింగురోడ్డు దేశంలో కెల్లా అతిపెద్దదిగా నిర్మాణానికి లైన్ క్లియర్ అయిందని అంటున్నారు.

# వైసీపీని కేశినేని నాని ఇరికించేస్తున్నారా



**విజయవాడ :**విజయవాడ మాజీ ఎంపీ, వైసీపీ నేత కేశినేని శ్రీనివాస్ అలియాస్ నాని తన పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తన సోదరుడు, సిట్టింగు ఎంపీ కేశినేని శివనాథ్ అలియాస్ చిన్నితో విభేదిస్తున్న మాజీ ఎంపీ నాని కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికగా మడమ తిప్పని పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ పోరాటంలో భాగంగా మాజీ ఎంపీ నాని తన సొంత పార్టీకి చికాకు తెప్పించేలా వ్యవహరిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. విజయవాడ ఎంపీగా రెండు సార్లు పనిచేసిన కేశినేని నాని.. గత ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి తన తమ్ముడు కేశినేని చిన్ని చేతిలో ఓడిపోయారు. అయితే ఆ తర్వాత రాజకీయ సన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించిన మాజీ ఎంపీ నాని.. తన కార్యాలయం వద్ద పార్టీ జెండాలను కూడా తీసివేయించారు. మరోవైపు ఆయన మళ్లీ టీడీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఒకసారి, బీజేపీతో టచ్ లోకి వెళ్లారని మరోసారి ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని తోసిపుచ్చిన మాజీ ఎంపీ నాని.. ఇటీవల కాలంలో తన సోదరుడు, విజయవాడ ఎంపీ చిన్ని టార్గెట్ గా పలు విమర్శలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎంపీ చిన్ని అనుచరులకు విశాఖలో 60 ఎకరాల భూమిని కారుచౌకగా కట్టబెట్టారని ఆరోపించి దుమారం రేపారు.విశాఖలో ఉర్సా క్లస్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ కు 60 ఎకరాలు కేటాయించారని, అయితే ఆ కంపెనీకి ఊరూ పేరు లేదని, అదో బినామీ కంపెనీ అంటూ మాజీ ఎంపీ నాని బయటపెట్టిన తర్వాతే ఈ విషయాన్ని వైసీపీ అందిపుచ్చుకుంది. అలా తన పార్టీకి మంచి కంటెంట్ ఇచ్చిన నాని.. కొద్ది రోజుల్లోనే తలనొప్పి తెచ్చేలా మారిపోయారని అంటున్నారు.నేరుగా మాజీ ఎంపీ నాని నుంచి వైసీపీకి ఇబ్బంది లేకపోయినా, ఆయన చేస్తున్న ఓ ఆరోపణ మాత్రం పార్టీని ఇరకాటంలోకి నెట్టేస్తుందని అంటున్నారు. ఏపీ మద్యం స్కాంలో విజయవాడ ఎంపీ చిన్నికి కూడా భాగస్వామ్యం ఉందని, ఏ1 నిందితుడు రాజ్ కేసిరెడ్డితో కలిసి సూటు కేసు కంపెనీల ద్వారా డబ్బు విదేశాలకు తరలించారని మాజీ ఎంపీ ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ విషయంపై దర్యాప్తు చేయాలని ఈడీకి కూడా లేఖ రాశారు.అయితే ఇదే విషయం వైసీపీకి ఇబ్బందులు తెస్తోందని అంటున్నారు. అసలు మద్యం స్కాం జరగలేదని వైసీపీ వాదిస్తుండగా, స్కాం జరిగిందనే విషయాన్ని నిర్ధారిస్తున్నట్లు మాజీ ఎంపీ ప్రకటనలు ఇవ్వడంతో వైసీపీ ఆత్మరక్షణలో పడిపోయిందంటున్నారు. స్కాంలో నిందితులు అంతా పార్టీతో సంబంధం ఉన్నవారు కావడం, వారితో వ్యాపార భాగస్వామ్యాన్ని లింకు చేస్తూ విజయవాడ ఎంపీకి కూడా స్కాంలో పాత్ర ఉందని మాజీ ఎంపీ వాదిస్తుండటంతో ఆయన వాదనను ఎలా సమర్థించాలో తెలియక వైసీపీ తలపట్టుకుంటోందని అంటున్నారు.తన తమ్ముడితో విభేదాలు ఉంటే వేరే పద్ధతిలో చూసుకోవాలని, కానీ లిక్కర్ స్కాంలోనూ ఆయన ప్రమేయం ఉందని చెప్పడం వల్ల స్కాం జరిగిందని పార్టీ నేతలే అంగీకరించినట్లు అవుతోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## భారత్‌లోనే సంచలనం ఈ నగరంలో ఒక్క బిచ్చగాడు కూడా లేడంట

**మధ్యప్రదేశ్ :**మన దేశంలో చాలా నగరాల్లో రోడ్ల మీద, గుళ్ల దగ్గర, సిగ్నల్స్ దగ్గర బిచ్చగాళ్లు కనిపిస్తుంటారు. కానీ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ మాత్రం వీళ్లందరికీ షాకిచ్చింది. దేశంలోనే మొట్ట మొదటి బిచ్చగాళ్లు లేని నగరంగా మారిపోయిందట. ఇది ఎవరో చెప్పిన మాట కాదు.. స్వయంగా అక్కడి అధికారులే చెప్పారు. ఏడాది కిందట ఇండోర్ వీధుల్లో దాదాపు 5 వేల మంది బిచ్చగాళ్లు ఉండేవారని వాళ్లు గుర్తు చేస్తున్నారు.ఇండోర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సింగ్ మాట్లాడుతూ.. "మా ఇండోర్ ఇప్పుడు ఇండియాలోనే నంబర్ వన్. ఇక్కడ ఒక్క బిచ్చగాడు కూడా లేడు!" అని తెలిపారు. నగరంలో ఉన్న బిచ్చగాళ్లందరికీ ఉద్యోగాలు ఇప్పించామని, వాళ్లకు మంచిగా



ఉండేందుకు ఇళ్లు ఏర్పాటు చేశామని, ఇక బిచ్చమెత్తుకుంటున్న పిల్లలనైతే బడిలో చేర్పించామని ఆయన చెప్పారు. బిచ్చాటనను పూర్తిగా తరిమికొట్టడానికి తాము చాలా కష్టపడ్డామని ఆయన అన్నారు. ఈ మంచి పనిని కేంద్ర ప్రభుత్వం, వరల్డ్ బ్యాంక్ టీమ్ కూడా మెచ్చుకున్నారట. అంతేకాదు, దేశంలో బిచ్చాటనను ఆపేయడానికి కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టిన పైలట్ ప్రాజెక్ట్‌లో ఇండోర్ కూడా ఒకటని ఆయన గర్వంగా చెప్పారు.ఇంకో పెద్దాయన అయితే ఒక సూపర్ ఆఫర్ ప్రకటించారు. ఎవరైనా బిచ్చగాళ్ల గురించి సమాచారం ఇస్తే వాళ్లకు వెంటనే రూ. 1,000 బహుమతి ఇస్తారట. ఇప్పటికే చాలా మందికి ఈ బహుమతి ఇచ్చేశారట. ఈ విషయం గురించి మహిళా, శిశు అభివృద్ధి శాఖ మొదలుపెట్టామని చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వచ్చే 24 గంటలు అత్యంత కీలకం



**హైదరాబాద్ :**మద్యం స్కాంలో కీలకమైన ముగ్గురు నిందితుల కోసం పోలీసులు మూడు రాష్ట్రాల్లో జల్లెడపడుతున్నారు. ఆ ముగ్గురిలో ఇద్దరు గత ప్రభుత్వంలో సీఎంవోనే నడిపిన అధికారులు కావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందా? అనే ఉత్కంఠ ఎక్కువవుతోంది. నిందితుల అరెస్టే లక్ష్యంగా పోలీసులు సోదాలు చేయడం, ఎక్కడా వారి ఆచూకీ తెలియకుండా నిందితులు జాగ్రత్త పడటంతో అనుక్షణం టెన్షన్.. టెన్షన్ గా మారిందంటున్నారు.ఏపీ మద్యం స్కాంలో వచ్చే 24 గంటలు అత్యంత కీలకంగా చెబుతున్నారు. స్కాంలో ఏ31, ఏ32, ఏ33గా అభియోగాలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ సీఎం వ్యక్తిగత కార్యదర్శి క్రిష్ణమోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ముందస్తు బెయిల్ పిటిషన్లు 13వ తేదీన సుప్రీంకోర్టులో విచారణకు రానున్నాయి. ఇప్పటికే అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని వారు పెట్టుకున్న పిటిషన్లను హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టివేశాయి. ఈ పరిస్థితుల్లో ముందస్తు బెయిల్ ఒక్కటే నిందితులకు ఉపశమనం కల్పించే అవకాశం ఉందంటున్నారు. దీంతో ముందస్తు బెయిల్ పై సుప్రీం నిర్ణయం వెలువడే వరకు పోలీసులకు చిక్కకుండా ఉండేలా నిందితులు తప్పించుకుతిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు ముందస్తు బెయిల్ పై విచారణ మొదలవ్వకముందే ముగ్గురు నిందితులను అరెస్టు చేయాలని కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు పావులు కదుపుతున్నారు. మద్యం స్కాంలో ఈ ముగ్గురి పాత్ర అత్యంత కీలకంగా సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. మద్యం డిస్టలరీల నుంచి వసూలు చేసిన కమీషన్లు ఈ ముగ్గురు ద్వారానే బిగ్ బాస్ కి చేరవేశారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీంతో వీరిని అరెస్టు చేసి బిగ్ బాస్ కి చెక్ చెప్పేలా ప్రభుత్వం వ్యూహం పన్నిందని అంటున్నారు. వీరి అరెస్టుతో బిగ్ బాస్ ని ఇరుకున పెట్టే అవకాశాలు ఉండటంతో సిట్ కూడా అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని చెబుతున్నారు.గత ప్రభుత్వంలో సీఎంవోలో అన్నీ తానై వ్యవహరించిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, అప్పటి సీఎం ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ ద్వారానే కమీషన్లు అంతిమ లబ్ధిదారుకు చేరేవని చెబుతున్న ప్రభుత్వానికి ఈ ముగ్గురి అరెస్టు ప్రతిష్ఠాత్మకంగా మారిందని అంటున్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి అరెస్టు భయంతో తప్పించుకుతిరుగుండటంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సీనియర్ అధికారిగా పనిచేసిన ధనుంజయరెడ్డి విచారణను ఎదుర్కొంటే పరిస్థితి ఇంకోలా ఉండేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సిట్ నోటీసులకు స్పందించకుండా, విచారణకు గైర్హాజరు కావడం తప్పుడు సంకేతాలను పంపినట్లైందని అంటున్నారు.మరోవైపు ధనుంజయ్ రెడ్డి అండ్ టీం అరెస్టు కోసం సిట్ పకడ్బందీగా పావులు కదుపుతోంది. వారిని అరెస్టు చేస్తే మంగళవారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చే ముందస్తు బెయిల్ పిటిషన్ నిరర్థకమవుతోందనే అంచనాతో ఎట్టి పరిస్థితుల్లో రేపు ఉదయం కోర్టు తెరిచే సమయానికి అరెస్టు చేయాలని సిట్ అధికారులు స్కెచ్ వేస్తున్నారు. ఏపీతోపాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో నిందితుల కోసం సోదాలు చేస్తున్నారు. అయితే ఎక్కడా చిన్న క్లూ కూడా లభించకపోవడంతో పోలీసుల ప్రయత్నాలు ఫలించడం లేదంటున్నారు. మొత్తానికి మం గళవారం సుప్రీంకోర్టు తెరిచే సమయానికి కీలక పరిణామాలు జరుగుతోంది.

# అమెరికా ఫౌండర్‌పై మరీ అసభ్యకరంగా భారతీయ టెకీ దాడి





**హైదరాబాద్ :**ఒక అమెరికన్ ఫౌండర్ , ఒక భారతీయ టెకీ మధ్య జరిగిన గొడవ టెక్ పరిశ్రమలో కలకలం రేపింది. ఈ వృత్తిపరమైన ప్రవర్తన చర్చనీయాంశమైంది. ఈ సంఘటన ముఖ్యంగా కొం తమంది భారతీయ డెవలపర్ల గురించి ప్రతికూల అభిప్రా యానికి దారితీసే అవకాశం ఉంది.అమెరికాకు చెందిన వ్యవ స్థాపకుడు లీ కాల్కోట్, తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో ఒక భారతీయ సాఫ్ట్‌వేర్ డెవలపర్ నుండి వచ్చిన దుర్భాషలతో కూడిన బెదిరింపు సందేశాన్ని ఇటీవల బహిర్గతం చేశారు. 2025 గూగుల్ సమ్మర్ ఆఫ్ కోడ్ ( ప్రోగ్రామ్‌కు ఎంపిక కాని తన స్నేహితుడి తరపున ఈ సందేశం పంపబడింది.కాల్కోట్ ఆ సందేశం యొక్క స్క్రీన్‌షాట్‌ను తన ప్రొఫైల్‌లో పంచుకున్నారు. అందులో హిందీలో తీవ్రమైన , అసభ్యకరమైన భాష ఉపయో గించబడింది. కాల్కోట్ మొదట ఆ సందేశానికి వ్యంగ్యంగా స్పందించారు, పంపిన వ్యక్తి యొక్క "సృజనాత్మకత", "ఖచ్చి తత్వం", "వ్యాకరణం" , "ప్రభావశీలత"ను చమత్కారంగా ట్వీట్ చేశారు..అయితే, ఈ విషయం ఇక్కడితో ఆగలేదు. కాల్కోట్ తన పోస్ట్‌లను తొలగించాలని డిమాండ్ చేస్తూ మరిన్ని బెదిరింపులు రావడం మొదలయ్యాయని తెలిపారు. మొదటి సందేశం పంపిన వ్యక్తితో సంబంధం ఉన్న కొందరు వ్యక్తుల నుండి చంపేస్తామనే బెదిరింపులతో సహా మరిన్ని బెదిరింపులు వచ్చాయని అమెరికన్ ఫౌండర్ తెలిపాడు.ఈ సంఘటన ప్రపం చవ్యాప్తంగా ఉన్న నెటిజన్ల నుండి తీవ్ర విమర్శలను ఎదు ర్కొంది. అనేక మంది భారతీయ డెవలపర్‌లు , టెక్ నిపుణులు ఈ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలకు బాధ్యత వహించాలని పరిశ్రమను కోరారు. కొంత మంది యువ టెక్ ఔత్సాహికులలో ఎదురవుతున్న ఆందో ళనకరమైన ధోరణిపై కూడా ఈ సంఘటన దృష్టిని సారిం చింది. వారు ప్రోగ్రామ్ తిరస్కరణలను లేదా వృత్తిపరమైన ఎదురుదెబ్బలను వ్యక్తిగత అవమానాలుగా భావిస్తున్నారు. దూకుడుగా, వృత్తి పరంగా కాకుండా ప్రతిస్పంది స్తున్నారు. ఇటువంటి ప్రవర్తన కేవలం వృత్తిపరమైన లోపం మాత్రమే కాదు, ఇది భారతీయ డెవలపర్ల యొక్క ప్రపంచవ్యాప్త ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీస్తుంది. అంతర్జాతీయ టెక్ సమాజాలు, సహకారాలలో భారతీయ ప్రతిభ కీలకమైన పాత్ర పోషిస్తున్నందున, ఇటువంటి సంఘటనలు మొత్తం పర్యావరణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ఇది గౌరవం , సహకారం ద్వారా బలమైన ప్రపంచ సంబంధాలను నిర్మించడానికి కృషి చేస్తున్న అనేక మంది అంకితభావంతో, నైతికత కలిగిన భారతీయ డెవలపర్ల ప్రయత్నాలను కూడా తగ్గిస్తుంది.ఈ ఘటన ద్వారా టెక్ పరిశ్రమలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు వృత్తిపరమైన నైపుణ్యం , వినయం కూడా అంతే ముఖ్యమని గుర్తించడం చాలా అవసరం. నిర్మాణాత్మక విమర్శలను స్వాగతించే వాతావరణాన్ని ప్రోత్సహించడం.. తిం స్కరణను దుర్భాషలాడడం.. బెదిరింపులకు పాల్ప డకూ డ దనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# వలంటీర్ల పేరిట రూ.272 కోట్లు వైసీపీ లిస్టులో ఇది మరొకటి



**అమరావతి:**వైసీపీ ప్రభుత్వంలో మరో స్కాం వెలుగులోకి తెచ్చింది ఏపీ ప్రభుత్వం అని అంటున్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత అనేక కుంభకోణాలను తవ్వితీయగా, తాజాగా వలంటీర్లకు శిక్షణ పేరిట కూడా స్కాం చేశారని కథనాలు ప్రచురితమవుతున్నాయి. దీంతో వైసీపీ ప్రభుత్వం అత్యంత గొప్పగా చెప్పుకున్న వలంటీర్లు ప్రజలకు ఏ మేర మేలు చేశారో గానీ వైసీపీ నేతలకు మాత్రం భారీగా లబ్ధి చేకూర్చారని టీడీపీ విమర్శిస్తోంది. తాజాగా బయటపడిన ఈ అక్రమ చెల్లింపుల విషయమై కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది సస్పెన్స్ క్రియేట్ చేస్తోంది .ప్రజలకు సేవచేసేందుకు అంటూ వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వలంటీర్ల వ్యవస్థ ద్వారా వైసీపీకి సేవ చేసే అస్మదీయులకు భారీగా ప్రయోజనం కలిగిందని ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ప్రతి నెల రూ.5 వేల గౌరవ వేతనంపై పనిచేసే వలంటీర్లకు న్యూస్ పేపర్ల కోసం రూ.200 చెల్లించడంపైనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు అంతకు మించి అన్నట్లు వలంటీర్లకు శిక్షణ నిమిత్తం నాలుగేళ్లలో రూ.272 కోట్లు చెల్లించడం సంచలనం సృష్టిస్తోంది.
50 ఇళ్లకు ఓ వలంటీర్ చొప్పున గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండున్నర లక్షల మంది వలంటీర్ల సేవలను వినియోగించుకున్న విషయం తెలిసిందే. కేవలం పదో తరగతి చదువుకున్న వారిని వలంటీర్లుగా తీసుకుని వారి పరిధిలోని 50 ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం, పథకాలు పంపిణీ చేయడం, పెన్షన్ ఇవ్వడం వంటి పనులు చేయించేవారు. అయితే వారు సమర్థంగా పనిచేయడానికి ఏటా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించి రామ్ ఇన్ఫో అనే సంస్థను ఎంపిక చేశారు. ఏడాదికి రూ.68.62 కోట్లు చొప్పున నాలుగేళ్లకు సుమారు రూ.272 కోట్లు చెల్లించారు. కూటమి ప్రభుత్వం తాజాగా ఈ చెల్లింపులపై ఆరా తీయగా సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి.వలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసిన రామ్ ఇన్ ఫ్రా గత నాలుగేళ్లలో ఎక్కడా అలాంటి కార్యక్రమం చేపట్టలేదని ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. శిక్షణ పేరిట ఆ నిధులను దారి మళ్లించి ఐ ప్యాక్ సిబ్బందికి అందజేశారని అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. వైసీపీకి వ్యూహాలు అందజేసే ఐ ప్యాక్ ఆ పార్టీ కార్యకర్తలకు సాంకేతిక శిక్షణ, రాజకీయ తరగతులు నిర్వహించేది. దీనికి డబ్బు చెల్లించేందుకు ప్రభుత్వ నిధులను వాడుకున్నారని ప్రభుత్వం సందేహిస్తోంది.దీంతో వలంటీర్ల పేరిట కూడా స్కాం చేశారని టీడీపీ మండిపడుతోంది. ప్రభుత్వం తక్షణం ఈ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించాలని కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. కాగా, తాజా స్కాంపై వైసీపీలోనూ తీవ్ర చర్చ జరుగుతోంది. వరుస స్కాంల్లో పార్టీ నేతలు చిక్కుకోవడం ఆ పార్టీని ఆత్మరక్షణలోకి నెట్టేస్తుందని అంటున్నారు. మరోవైపు ఏపీపీఎస్సీలో అక్రమాలు, మద్యం స్కాం ఇలా రకరకాల కేసుల్లో అరెస్టులతో హడలెత్తిస్తున్న ప్రభుత్వం వలంటీర్ల శిక్షణ పేరిట దారిమళ్లిన నిధులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# చెస్‌ను బ్యాన్ చేసిన తాలిబన్లు ఎందుకో తెలుసా



**హైదరాబాద్ :**అఫ్గానిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఓ కొత్త రూల్ తీసుకొచ్చింది. అదేంటంటే ఇకపై అక్కడ చెస్ ఆడకూడదట. ఎందుకంటే ఆ ఆట జూదానికి దారి తీస్తుందని వాళ్లు భావిస్తున్నారట. తమ ఇస్లామిక్ చట్టాల ప్రకారం జూదం ఆడటం నేరం కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నామని వాళ్లు చెప్తున్నారు. ఈ విషయాన్ని అక్కడి క్రీడా శాఖ అధికారి ఒకరు ఆదివారం ధృవీకరించారు. అఫ్గానిస్తాన్‌లో అన్ని క్రీడా కార్యక్రమాలను చూసేది తాలిబన్ల క్రీడా విభాగమే. ఆ శాఖ ప్రతినిధి అటల్ మష్వానీ చెప్పిన దాని ప్రకారం.. షరియా చట్టం ప్రకారం చెస్‌ను జూదంగా పరిగణిస్తున్నారట. తాలిబన్లు ఈ చట్టాన్ని చాలా కఠినంగా పాటిస్తారు.
మష్వానీ ఇంకా మాట్లాడుతూ.. "షరియాలో చెస్‌ను జూదానికి ఒక మార్గంగా భావిస్తారు. గతేడాది ప్రకటించిన ఓ చట్టం ప్రకారం ఇది నిషేధించబడినట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముఖ్య కారణం మతపరమైన అంశాలేనని ఆయన స్పష్టం చేశారు. "చెస్ క్రీడ విషయంలో మతపరమైన కొన్ని ఆందోళనలు ఉన్నాయి. ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు అఫ్గానిస్తాన్‌లో చెస్‌పై నిషేధం కొనసాగుతుంది" అని మష్వానీ తేల్చి చెప్పారు.స్థానికుల పరిస్థితి ఏంటి?కాబూల్‌లో అజీజుల్లా గుల్జాదా అనే వ్యక్తికి ఒక కేఫ్ ఉంది. అక్కడ గత కొన్నేళ్లుగా అనధికారికంగా చెస్ పోటీలు జరిగేవి. అయితే అక్కడ ఎలాంటి జూదం జరగలేదని ఆయన ఖండించారు. అంతేకాదు, చాలా ముస్లిం దేశాల్లో చెస్ ఆడుతున్నారని ఆయన గుర్తు చేశారు. "చాలా ఇతర ఇస్లామిక్ దేశాల్లో అంతర్జాతీయ స్థాయిలో ఆడే ప్లేయర్లు ఉన్నారు" అని ఆయన ఏఎఫ్పీ వార్తా సంస్థతో అన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని, కానీ ఇది తన వ్యాపారానికి, ఆ ఆటను ఇష్టపడేవారికి బాధ కలిగిస్తుందని ఆయన అన్నారు. "ఈ రోజుల్లో యువతకు పెద్దగా సరైన పనులు లేవు. అందుకే చాలా మంది ప్రతిరోజూ ఇక్కడికి వచ్చేవారు. ఒక కప్పు టీ తాగి తమ స్నేహితులతో చెస్ ఆడేవారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
అఫ్గానిస్తాన్ అధికారులు గత కొన్నేళ్లుగా ఇతర క్రీడలపై కూడా ఆంక్షలు విధించారు. దేశంలో మహిళలు క్రీడల్లో పాల్గొనకుండా పూర్తిగా నిషేధించారు. గత ఏడాది, మిక్స్ మార్షల్ ఆర్ట్స్ వంటి ఫ్రీ ఫైటింగ్ ప్రొఫెషనల్ పోటీలను కూడా ప్రభుత్వం నిషేధించింది. అది చాలా హింసాత్మకంగా.. షరియాకు విరుద్ధంగా ఉందని వారు చెప్పారు.

# ఏపీలో రేషన్ కార్డు దారులకు కీలక అప్డేట్



**అమరావతి:**రాష్ట్రంలోని కొత్త రేషన్ కార్డు దారులకు గుడ్ న్యూస్ తెలిపింది కూటమి ప్రభుత్వం. ఇటీవలె కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల ప్రక్రియ మొదలైన విషయం తెలిసిందే. అయితే గత ప్రభుత్వం సమయంలో రేషన్ కార్డుల కోసం అప్లై చేసు కున్న వారు మళ్లీ అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని ఇప్పటికే ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే తాజాగా మరికొంత మందిని కొత్త రేషన్ కార్డు అర్హుల జాబితాలోకి తీసుకొస్తున్నట్లు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వాళ్ల వివరాలు వెల్లడించారు.కొత్త రేషన్ కార్డులపై పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. ఆదివారం గుంటూరు జిల్లా తెనాలిలో ఆయన మాట్లాడుతూ పలు కీలక అప్డేట్స్ ఇచ్చారు. రాష్ట్రంలోని ఒంటరి, లింగమార్పిడి అయిన వాళ్లకు కూడా రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అం తేకాక ఈ నెల 15 నుంచి వాట్సాప్ ద్వారా రేషన్ కార్డు సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. వివాహం కా కుండా 50 ఏళ్లు దాటి ఒంటరిగా ఉంటున్న వాళ్లు.. ఆశ్ర మాల్లో ఉంటున్న నిరాశ్రయులు.. అంతేకాక లింగమార్పిడి చేయించుకున్న వాళ్లకు కూడా కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మేరకు తెలిపారు.

## ఇల్లు కట్టుకోవాలనుకునే హైదరాబాద్ వాసులకు అదిరిపోయే శుభవార్త



**హైదరాబాద్ :**గ్రేటర్ హైదరాబాద్ లో ఇల్లు కట్టుకోవాలి అనుకునే వారికి శుభవార్త. హైదరాబాదులో ఇల్లు కట్టుకోవాలంటే ఇంటి అనుమతి తీసుకోవడం దగ్గర నుంచి, ఇంటి నిర్మాణానికి కావలసిన ఇసుకను తెచ్చు కోవడానికి కూడా నానా తిప్పలు పడాల్సి ఉంటుంది. విపరీతంగా ఇసుక ధరలు పెం చేసి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెడుతూ టిజిఎండిసి కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ ఇసుక బజార్ లుప్రైవేట్ వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో రెండు, మూడు వేల రూపాయలు అదనంగా తీసుకుని విక్రయిస్తున్న ఇసుక దందాకు చెక్ పెట్టడం కోసం ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది.ఇసుక బజార్లలో నేరుగా, వేగంగా, తక్కువ ధరకు ఇసుకను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ చర్యలలో భాగంగానే టీజీ ఎండీసీ హైదరాబాద్లో గృహ నిర్మాణ దారులు, మరియు సామాన్య ప్రజల అవసరాలకు తగినట్టుగా ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇసుక కావలసినవారు ఫోన్ చేస్తే 48 గంటల్లోనే ఇసుకను ఇంటికి నేరుగా సరఫరా చేసేలాగా ఏర్పాట్లు చేసింది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ అబ్దుల్లాపూర్మెట్, వట్టినాగులపల్లి, బౌరంపేట, ఆదిభట్లలో మొత్తం నాలుగు ఇసుక బజార్లను ప్రారంభించి ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో 1,78,000 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వ నిర్ణయంతో నిర్మాణదారులకు రిలీఫ్గతంలో వివిధ జిల్లాల నుంచి ఇసుకను హైదరాబాద్ కు తీసుకువచ్చి ప్రైవేట్ వ్యాపారదారులు అధిక ధరలకు విక్రయించేవారు. ఇక అవసరాన్ని బట్టి ప్రజలకు కొనక తప్పేది కాదు. కానీ ప్రస్తుతం ప్రభుత్వమే నేరుగా ఇసుక బజార్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకు తీసుకొని విక్రయిస్తూ ఉండడంతో గృహ నిర్మాణదారులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.ఈ నాలుగు చోట్ల మాత్రమే కాకుండా త్వరలో శామీర్ పేట, ఘట్కేసర్ ప్రాంతాలలో కూడా ఇసుక బజార్ లను ఏర్పాటు చేసామని టీజీఎండీసీ అధికారులు చెబుతున్నారు. ఎవరికైనా ఇసుక కావాలంటే టీజీఎండీసీ వెబ్సైట్ ద్వారా ఆర్డర్ చేసుకోవాలని చెబుతున్నారు. ఇసుక రీచ్ నుండి దూరాన్ని బట్టి వాహనాల అద్దె చెల్లించాలని, ఆర్డర్ చేసిన 48 గంటల్లో ఇసుకను ఇంటికి పంపిస్తామని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం ఈ నాలుగు ప్రాంతాలకు నల్గొండ, కొత్తగూడెం రీచ్ ల నుంచి ఇసుక సరఫరా అవుతున్నట్టు చెబుతున్నారు. గృహ నిర్మాణాలు చేసుకోవాలనుకునే సామాన్యులకు తక్కువ ధరకు ప్రభుత్వమే ఇసుకను అందించే ఇసుక బజార్లను ఏర్పాటు పరిణామంగా చెప్పాలి.

## ఏడాది క్రితం మన మాటలు నిజమయ్యాయి



**అమరావతి:**ఏపీలో గత ఎన్నికల్లో జనసేన విజయంలో కీలకంగా పనిచేసి, ఆ తర్వాత ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్న కొణిదెల నాగబాబు.. సరిగ్గా ఏడాది క్రితం జరిగిన ఓ విషయాన్ని ఇవాళ ఎక్స్ లో పంచుకున్నారు. అప్పట్లో తన సోదరుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూ, తనకూ మధ్య జరిగిన ఓ సంభాషణను నాగబాబు ఇవాళ గుర్తుచేసుకున్నారు. అంతే కాదు సోదరుడు పవన్ కూ గుర్తుచేశారు. దీంతో నాగబాబు ట్వీట్ వైరల్ అవుతోంది. సేనాని..సరిగ్గా ఏడాది క్రితం మనిద్దరి మధ్య జరిగిన సంభాషణ నిజమైందంటూ నాగబాబు ఇవాళ ట్వీట్ చేశారు. మీరు చిందించిన చెమట కూటమి గెలుపుకు బాటైందన్నారు. జవాబుదారీతనంతో కూడిన పరిపాలన ప్రజలకు చేరువైందన్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమమైందని, ఆడ బిడ్డలు, అక్క చెల్లెళ్ళకు రక్షణ తోడైందని, అయిదున్నర కోట్ల ఆంధ్రుల కల నిజమైందని నాగబాబు గుర్తుచేసుకుంటున్నారు.సరిగ్గా ఏడాది క్రితం మనిద్దరి మధ్య జరిగిన సంభాషణ నిజమైంది, మీరు చిందించిన చెమట కూటమి గెలుపుకు బాటైంది, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన ప్రజలకు చేరువైంది. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమమైంది. ఆడ బిడ్డలు, అక్క చెల్లెళ్ళకు రక్షణ తోడైంది, అయిదున్నర కోట్ల ఆంధ్రుల అప్పట్లో ఎన్నికలకు ముందు కూటమి దిశగా తన పార్టీతో పాటు టీడీపీ, బీజేపీలను నడిపించడం ద్వారా పవన్ కళ్యాణ్ ఎన్డీయే విజయానికి బాటలు వేశారు. టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి తన పార్టీని విజయం దిశగా నడిపించారు. ఈ క్రమంలో 22 సీట్లు మాత్రమే తీసుకున్నా అన్నింట్లోనూ గెలిచి సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా తమ్ముడు పవన్ కళ్యాణ్ శ్రమ వృథా కాకుండా నాగబాబు కూడా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఇది కూటమి విజయానికి ఎంతో కీలకంగా మారింది. దీంతో అప్పటి రోజుల్ని నాగబాబు గుర్తుచేసుకున్నారు. ఈ ట్వీట్ లో పవన్ , తాను కలిసున్న ఓ ఫోటోనూ కూడా జత చేశారు.

## మిగిలిపోతున్న తిరుమల శ్రీవారి దర్శన టికెట్లు



**తిరుమల:**తిరుమలలో రద్దీ సాధారణంగా ఉంది. ఈ సారి వేసవి సెలవుల్లో రద్దీ పెరుగుతుందనే అంచనాలతో టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేసారు. బ్రేక్ దర్శనాలను రద్దు చేసారు. జూలై 15వ తేదీ వరకు సిఫారసు లేఖలను అనుమతించమని వెల్లడించారు. అయితే, టీడీపీ అంచనా లు తప్పు తున్నాయి. వేసవి రద్దీ ఆశించిన స్థాయిలో లేదు. దర్శన క్యూ లైన్లు కొన్ని సందర్భాల్లో ఖాళీగా కనిపిస్తున్నాయి. అనూహ్యంగా వారం రోజులుగా శ్రీవాణి దర్శన టికెట్లు సైతం మిగిలి పోవటం ఆశ్చర్యకరంగా మారుతోంది. తిరుమలలో ఈ సారి వేసవి సెలవుల్లో భిన్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రతీ ఏటా వేసవి లో తిరుమల భక్తులతో రద్దీగా ఉంటుంది. ఈ సారి అదే అంచనాలతో టీటీడీ ముందస్తు చర్యలను చేపట్టింది. వీఐపీ లేఖలను రద్దు చేసింది. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులకే బ్రేక్ దర్శనాలను పరిమితం చేసిం ది. అటు ఆపరేషన్ సింధూర్ తో అంచనాలు తారు మారు అయ్యాయి. ప్రతీ వేసవిలోనూ దర్శనా నికి భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లతో పాటు క్యూ లైన్లు కిలో మీటర్ల మేర వ్యాపిస్తాయి. ఈ ఏడాది మాత్రం భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. గతేడాది ఎన్నికల నేపథ్యంలో మే 1 నుంచి 10వ తేదీ వరకు 7,04,760 లక్షల మంది శ్రీవారిని దర్శించుకోగా, ఈ సారి కూడా అదే సంఖ్యలో 7,04,689 మంది శ్రీవారిని దర్శనం చేసుకున్నారు.సాధారణంగా తిరుమల శ్రీవారి దర్శన టోకెన్లు ఆన్ లైన్ తో పాటుగా ఆఫ్ లైన్ లో భక్తులు పోటీ పడి మరీ దక్కించుకుంటారు. నిమిషాల వ్యవధిలో టికెట్లు పూర్తి అవుతాయి. అయితే, తాజాగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లకు ఆదరణ తగ్గినట్లు కనిపిస్తోంది. వారం రోజులుగా శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు భారీగా మిగిలిపోతున్నట్లు తెలుస్తోంది. గడచిన ఆరు రోజుల్లో ఏకంగా 4,113 టికెట్లు మిగిలిపోయాయి. కాగా టీటీడీ రోజుకు 1500 శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు కేటాయిస్తోంది.

## పల్లాకు ఇది చాలునా ఇంకా కావాలా



**విశాఖ:**ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాసరావు పుట్టిన రోజు మే 12. దాంతో పార్టీ క్యాడర్ అంతా ఆనందంగా ఆయన జన్మ దిన వేడు కలను జరుపుతున్నారు. పల్లా టీడీపీలో సీని యర్ నేత, రెండు సార్లు గాజువాక నుంచి ఎమ్మె ల్యేగా నెగ్గారు. ఇక ఈసారి గెలిస్తే మంత్రి పదవి కచ్చితంగా దక్కుతుందని అంతా భావిం చారు.ఆయనకు వచ్చిన భారీ మెజారిటీ అలాంటిది మరి. ఏపీలోనే అత్యధిక మెజారిటీ గాజువాకలో తెచ్చుకున్నారు. అయితే ఆయనకు మంత్రి పదవి కాకుండా ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చారు. నిజానికి పార్టీ పదవి మంచిదే. కానీ ప్రాంతీయ పార్టీలలో స్టేట్ ప్రెసిడెంట్ అయినా ఆరవ వేలు లాంటిదే అని అంటారు.ఇక జాతీయ పార్టీలలో అయితే స్టేట్ ప్రెసిడెంట్ అంటే సొంతంగా చక్రం తిప్పే చాన్స్ ఉంటుంది. అది కూడా పార్టీ విపక్షంలో ఉన్నపుడు విలువ ఎక్కువ. అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రికే ఆ గౌరవం. దాంతో టీడీపీలో పల్లాకు ముందు కిమిడి కళా వెంకట్రావు అచ్చెన్నాయుడు వంటి వారు ఈ పదవులు చేసినా పెద్దగా వారికి పని లేదని అంటున్నారు. ఏదో పేరుకు మాత్రమే ఈ పదవి అని అంటున్న వారూ ఉన్నారు.
అన్ని విషయాలూ చంద్రబాబు లోకేష్ చూసుకుంటారు అని అంటారు. అందుకే మంత్రి పదవి తమ నాయకుడికి కావాలని క్యాడర్ గట్టిగా కోరుకుంటోంది. విశాఖ జిల్లాలో యాదవ సామాజిక వర్గం బలంగా ఉంది. ఇటీవలనే వైసీపీకి చెందిన మేయర్ ని దించేసీ కూటమి మేయర్ ని గద్దెనెక్కించారు. దాంతో యాదవ సామాజిక వర్గానికి చెందిన వారిని తప్పించారు అని ఆ సామాజిక వర్గం నేతలు గుస్సా మీద ఉన్నారు.

# నిర్ణయం మార్చుకున్న కేశినేని నాని



**విజయవాడ :**ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటోంది. కూటమిగా కొనసాగుతూనే మూడు పార్టీలు సొంతంగా బలం పెంచుకోవటం పైన వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కూటమి పాలన పైన ప్రజల్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉందని వైసీపీ భావిస్తోంది. కూటమి పార్టీల్లోకి చేరికలు కనిపించటం లేదు. మాజీ సీఎం జగన్ జిల్లాల పర్య టనలకు సిద్దం అవుతున్నారు. ఇదే సమయంలో టీడీపీలో ఎంపీగా పని చేసి.. వైసీపీ చేరి 2024 లో ఓడి.. ఆ తరువాత రాజకీయాలకు గుడ్ బై చెప్పిన కేశినేని నాని తన నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది.నాని అడుగులుటీడీపీ నుంచి విజయవాడ ఎంపీగా పని చేసిన కేశినేని నాని తిరిగి ఈ మధ్య కాలంలో యాక్టివ్ అవుతున్నారు. 2024 ఎన్నికల వేళ తన సోదరుడుతో విభేదాలు.. టీడీపీలో చిన్నికి ప్రాధాన్యత... సీటు ఆయనకే ఇస్తున్నారనే స్పష్టతతో కేశినేని నాని పార్టీ వీడారు. జగన్ పార్టీలో చేరారు. 2024 ఎన్నికల్లో విజయవాడ నుంచి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసారు. నాని పైన సోదరుడు చిన్ని టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తరువాత నాని రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అప్పటి నుంచి దూరంగానే ఉంటున్నారు. కాగా, కొంత కాలంగా చిన్ని లక్ష్యంగా నాని వరుస ట్వీట్లు చేస్తున్నారు. ఉర్సా వివాదం, రాజ్ కసిరెడ్డి తో చిన్ని సంబంధాల పైన సీఎం చంద్రబాబుకు నాని చేసిన ట్వీట్లు సంచలనంగా మారాయి.కేశినేని నాని క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నా... రాజకీయంగా మాత్రం తన సోదరుడు చిన్నినే టార్గెట్ చేస్తున్నారు. దీంతో, చిన్నితో పాటుగా విజయవాడ టీడీపీ నేతలు సైతం నాని పైన విరుచుకుపడుతున్నారు. జగన్ కోవర్టుగానే నాని టీడీపీలో కొనసాగారని ఆరోపణ లు చేస్తున్నారు. అయితే, నాని ఈ సారి చిన్ని పైన ఫిర్యాదులు.. నియోజకవర్గంలోని ముఖ్యుల తో సమావేశాలతో నాని ఆలోచన మారిందనే చర్చ విజయవాడలో మొదలైంది. విజయవాడతో తనకు ఉన్న అనుబంధం గురించి పలు సందర్భాల్లో నాని చెప్పుకొచ్చారు. ఎంపీగా తాను చేసిన కార్యక్ర మాలను వివరిస్తున్నారు. అయితే, వైసీపీ నుంచి బయటకు వచ్చిన నాని కూటమి పార్టీల్లోకి వెళ్లే ప్రయత్నం చేసారనే ప్రచారమూ ఉంది.కేశినేని నానికి బీజేపీ అధినాయకత్వంలోని ముఖ్యులతో ఉన్నాయి.

## పోలీసుల ఎదుట విచారణకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**సత్యసాయి జిల్లా:**సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని పాపిరెడ్డి పల్లిలో దారుణ హత్యకు గురైన పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కు టుంబాన్ని జగన్ పరామర్శి ంచడానికి వెళ్ళిన క్రమంలో వైసిపి కార్యకర్తలు రెచ్చిపోవడానికి ,పోలీసుల పైన రాళ్లు ఇవ్వడానికి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కారణమని పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ క్రమంలో తాజాగా ఆయనను పోలీ సులు విచారణ నిమిత్తం హాజరుకావాలని పిలిచారు.సత్యసాయి జిల్లాలో ఏప్రిల్ లో జగన్ పర్య టనలో ఉద్రిక్తతనేడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా సీకేపల్లి పోలీస్ స్టేషన్లో పోలీసుల విచారణకు హాజరయ్యారు. సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం పరి ధిలోని పాపిరెడ్డి పల్లి లో వైసీపీ కార్యకర్త దారుణ హత్యకు గురైన నేపథ్యంలో జగన్ ఆ కుటు ంబాన్ని పరామర్శించడానికి వెళ్లారు. జగన్ హెలికాప్టర్ ల్యాండ్ అయిన తర్వాత పలువురు కార్య కర్తలు, అభిమానులు ఒక్కసారిగా దూసుకువెళ్లడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకు ంది.పలువురు కార్యకర్తలు పోలీసుల పైకి రాళ్ళు రువ్వారు. ఈ ఘటన తర్వాత జగన్ పోలీసులపైన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా రామగిరి పోలీసులపైన ఆగ్రహం వ్యక్తం చేసిన జగన్ పోలీసులు తమ టోపీల పై ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టకుండా చంద్రబాబు చెప్పినట్లు చేస్తున్నారని, తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అలాంటి పోలీసుల బట్టలూడదీసి ప్రజల ముందు దోషిగా నిలబెడతాం అంటూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన రామగిరి ఎస్సైఇక ఈ క్రమంలో జగన్ వ్యాఖ్యలకు రామగిరి ఎస్సై సుధాకర్ స్పందించారు.

# నైరుతి ఆగమనం, ఇటు వడగాల్పులు



తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అదే విధంగా వర్షాలు కొనసాగుతున్నాయి. ఈ రోజు, రేపు తెలుగు రాష్ట్రా ల్లో వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఏపీలోని 144 మం డలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. కాగా, ఈ నెల 27న కేరళ తాకనున్న నైరుతి రుతుపవనాలు రేపు దక్షిణ అండమాన్ ను తాకనున్నాయి.
రుతుపవనాలుజినైరుతి రుతుపవనాలు ఈనెల 13వ తేదీన దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నే య బంగాళాఖాతంలో ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆ తర్వాత 4-5 రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రం, కొమరిన్ ప్రాంతం, దక్షిణ, మధ్య బంగాళాఖాతం, అండమాన్‌లో అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయని తెలిపింది. మరోవైపు ఆదివారం రాష్ట్రంలో ఎండ తీవ్రత కొనసాగింది. కోస్తాలోని అనేక ప్రాంతాలు, రాయలసీమలో పలుచోట్ల వేడి వాతావరణం నెలకొంది. ఉత్తర కోస్తాలో పలుచోట్ల వడగాడ్పులు వీశాయి. కోస్తాలో అనేక చోట్ల ఆకాశం నిర్మలంగా ఉండడం, వాయవ్య భారతం నుంచి వీచిన పొడిగా లులతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి.కాగా, ఏపీలోని 144 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లా పెదదోర్నాల, శ్రీకాకుళం జిల్లా జగ్గిలిబొంతులో 42.2, తిరుపతి జిల్లా ఓజిలి, అల్లూరి జిల్లా ఎర్రంపేటలో 41.8, ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. రాయలసీమ, కోస్తాలో అక్కడక్కడా పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. ఇక.. ఈ రోజు (సోమవారం) 42-43.5 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## ఏపీలో టీచర్ల బదిలీలు వీరికి తప్పనిసరి వారికి మినహాయింపు



**అమరావతి:**ఏపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీకి రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఈ మేరకు ప్రణాళికలు రూపొందించింది. ఉపాధ్యాయ సంఘాలతో చర్చల తరువాత మార్గదర్శకాలకు తుది రూపం ఇచ్చింది. ఈ నెల 15 నుంచి ఆన్‌లైన్ ద్వారా ప్రక్రియ చేపట్టేందుకు ప్రభు త్వం ప్రణాళిక రూపొందించింది. సర్వీసుకు ప్రామాణిక తేదీగా మే 31ని నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాలతో అంధ టీచర్లకు బదిలీల నుంచి మినహాయించారు. కాగా, పోస్టుల హేతుబద్ధీకరణ, బదిలీల ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయనుంది.తుది కసరత్తుఏపీలో ఉపాధ్యాయుల బదిలీలు .. పదోన్నతుల నిర్వహణకు వీలుగా తుది కసరత్తు జరుగుతోంది. ఈ నెల 15వ తేదీ నుంచి మొదలు పెట్టేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ, బదిలీల ఉత్తర్వులను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. రాష్ట్రంలో బదిలీల చట్టం ప్రకారం మొదటిసారి ఈ ప్రాసెస్ నిర్వహించనున్నారు. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ కొంతమంది అంధ ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించగా స్టేటస్‌కో విధించింది. దీంతో అంధ ఉపాధ్యాయుల పోస్టులకు సంబంధించిన బదిలీలను మినహాయించి, మిగతా వాటికి ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. ఆప్షన్స్ పెట్టుకునేందుకు మాత్రం వారికి అవకాశం కల్పిస్తున్నారు.బదిలీల్లో భాగంగా మొదట ప్రధానోపాధ్యాయులను బదిలీ చేయనున్నారు. దాంతో ఖాళీ అయిన స్థానాలు, కొత్తగా అవసరమయ్యే వాటిల్లో స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తారు. తర్వాత మిగతా ప్రక్రియ ఉంటుంది. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల అవసరాల మేరకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు పదోన్నతులు కల్పిస్తారు. కాకపోతే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల అవసరం చాలా తక్కువగా ఉన్నట్లు తెలిసింది.

# ఎస్-400 భారత్ కు రావడం వెనుక ఎంత కథ నడిచిందో తెలుసా

**న్యూఢిల్లీ:**భారత్ - పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ప్రస్తుతానికి చల్లారాయి.. శనివారం సాయత్రం 5 గంటల తర్వాత చీజ్ ఫైర్ ఒప్పందానికి ఇరుదేశాలు అంగీకరించాయి. అయితే.. ఈ యుద్ధంలో ప్రధాని మోడీ చెప్పినట్లు ఒక్క రౌండ్ లో కూడా పాకిస్థాన్ గెలవలేదు. ఆ విధంగా పాకిస్థాన్ ను ముప్పుతిప్పలు పెట్టిన భారత్ కున్న బలాల్లో అత్యంత కీలకమైనది భారత సుదర్శన్ చక్రం ఎస్-400!అవును... సాధారణం మిలటరీ జనాలకు తప్ప యుద్ధంలో వాడే ఆయుధాల గురించి పెద్దగా ఎవరికీ తెలియకపోవచ్చు. అయితే తాజాగా ఆపరేషన్ సిందూర్ కు ప్రతీకారంగా అంటూ భారత్ పై పాక్ క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాలను ప్రయోగించినప్పుడు ఒక్క క్షిపణి కూడా భారత భూభాగాన్ని గాయపరిచే అవకాశం కల్పించకుండా అడ్డుకుంది ఎస్-400.భారత గగనతల రక్షణ వ్యవస్థలోకి ఈ ఎస్-400 అంత ఈజీగా ఏమీ రాలేదు. దీని ధర చాలా ఎక్కువనే సంగతి పక్కనపెడితే... రష్యా నుంచి ఈ వ్యవస్థను కొనుగోలు చేసే విషయంలో అగ్రరాజ్యం అమెరికా నుంచి తీవ్ర ఒత్తిళ్లు, ఆంక్షలు ఎదురయ్యాయి. రష్యా చేసిన ఈ రక్షణ వ్యవస్థ.. అమెరికా ప్రయోగించే క్షిపణులను సైతం అడ్డుకోగలగడంతో.. అగ్రరాజ్యానికి కన్నుకుట్టిందని అంటారు.అందువల్లే... భారత్ తోపాటు పలు ప్రపంచ దేశాలకు అమెరికా ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది. ఎస్-400 ను కొనుగోలు చేయొద్దని చెప్పింది. ఈ వ్యవస్థను కొనుగోలు చేస్తే



ఆంక్షలు తప్పవంటూ తనదైన శైలిలో బ్లాక్ మెయిల్ కు దిగింది. అయితే ఈ హెచ్చరికలను భారత్ ఖాతరు చేయలేదు. అందుకు కారణం నాటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్ అని అంటారు.ఈ స్థాయి వ్యవస్థ భారత్ కు రావడంలో అప్పటి రక్షణ మంత్రి మనోహర్ పారికర్ పాత్ర కీలకం అని చెబుతారు. నాడు ఈ వ్యవస్థలు ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ కు అవసరమని ప్రధాని మోడీకి పారికర్ నొక్కి చెప్పారని అంటారు. ఈ నేపథ్యంలోనే రష్యాతో భారత్ ఒప్పందం చేసుకుంది. తమకు ఐదు ఎస్-400 లు కొనుగోలు చేయలని ఫిక్సయ్యారు.వీటికోసం భారత్ సుమారు 50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు సమాచారం! అయితే... అంతకు మించి అన్నట్లుగా ఈ వ్యవస్థ భారత్ కు న్యాయం చేసింది. గురువారం ఉదయం భారత్ లోని 15 నగరాల్లో గల సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ లను.. రాత్రి జమ్మూ లక్ష్యంగా మరిన్ని డ్రోన్లు, మిస్సైళ్లు, ఫైటర్ జెట్ లను పాక్ వదిలినప్పుడు ఇదే కాపాడింది!
పదుల సంఖ్యలో డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలను గాల్లోనే నాశనం చేసింది. ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... ఎస్-400 నిర్వీర్యం చేసిన శత్రు ఆయుధాల్లో... టర్కిష్ డ్రోన్లు, చైనా క్షిపణులు కూడా ఉన్నట్లు కేంద్రం చెప్పింది! దీంతో... ఆ రెండు దేశాలకు కూడా భారత గగనతల రక్షణ వ్యవస్థపై ఒక క్లారిటీ వచ్చినట్లయ్యిందని అంటున్నారు.
డ్రోన్లు, యుద్ధవిమానాలు, బాలిస్టిక్ క్షిపణులను అత్యంత కచ్చితత్వంతో ఇది నేలకూల్చగలదనే విషయంపై క్లారిటీ వచ్చింది! గురువారం ఉదయం నుంచి రాత్రి వరకూ భారత్ పై పాక్ సుమారు 50 డ్రోన్లు, 8 మిస్సైళ్లు, 3 ఫైటర్ జెట్ లను ప్రయోగించగా.. వాటన్నింటినీ సమర్ధవంతంగా నాశనం చేయడంలో ఈ ఎస్-400 పాత్ర అత్యంత కీలకం.ఈ విధీంగా అమెరికా ఆంక్షలు విధించినా.. పారికర్ పట్టుదలతో.. మోడీ ముందుకు కదలండతో 2018లో భారత్ అంబుల పొదిలో ఈ గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 వచ్చి చేరింది. ప్రస్తుతం భారత్ వద్ద ఇలాంటివి మూడు ఉండగా.. మరో రెండు వచ్చే ఏడాది ఆగస్టులో రావొచ్చని అంటున్నారు.

# చరిత్ర దాచిన నిజం అర్జెంటీనా నేలమాళిగలో నాజీల జాడ



**బ్యూనస్ :**అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్ లోని సుప్రీంకోర్టు భవనం నేలమాళిగలో ఆకస్మికంగా బయటపడిన అడాల్ఫ్ హిట్లర్ హయాం నాటి నాజీ సామగ్రి, పత్రాలు స్థానికంగానే కాదు, అంతర్జాతీయంగానూ తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. రెండో ప్రపంచ యుద్ధం నాటి ఈ కీలక ఆధారాలు ఎలా వచ్చాయి, వాటిలో ఏముంది అనే అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది.ఈ సంఘటన సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న మ్యూజియం ప్రదర్శన కోసం సన్నాహాలు జరుగుతున్న సమయంలో వెలుగు చూసింది. సిబ్బంది నేలమాళిగను శుభ్రం చేస్తుండగా, సుమారు 83 పెట్టెల నిండా ఈ చారిత్రక పత్రాలు, సామగ్రి కనుగొనబడ్డాయి. వీటిని తెరిచి చూడగా, రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీల భావజాలాన్ని ప్రచారం చేయడానికి ఉపయోగించిన పోస్ట్ కార్డులు, ఫోటోలు, నాజీ పార్టీకి సంబంధించిన వేలాది నోట్‌బుక్‌లు బయట పడ్డా యి.ప్రాథమిక దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం, ఈ పత్రాలు 1941లో జర్మన్ రాయబార కార్యాలయం నుంచి జపాన్ నౌక ద్వారా బ్యూనస్ ఎయిర్స్ చేరుకున్నాయి. అప్పట్లో వీటిని అర్జెంటీనా సుప్రీంకోర్టుకు అప్పగించినట్లు తెలుస్తోంది. అయితే, కాలక్రమేణా నాటి అధికారులు వీటి గురించి మరిచిపోయి ఉంటారని లేదా వీటి ప్రాముఖ్యతను గుర్తించకపోయి ఉం డవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇవి దశాబ్దాల పాటు నేలమాళిగలోనే నిద్రాణమై ఉన్నాయి.ప్రస్తుతం బయటపడిన ఈ పత్రాలు అత్యంత కీలకమైనవిగా భావిస్తున్నారు. వీటిలో హోలోకాస్ట్ రెండో ప్రపంచ యుద్ధంలో యూదులపై నాజీలు చేసిన దారుణ మారణకాండకు సంబంధించిన ఎన్నో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న నాజీల ఆర్థిక వ్యవహారాల నెట్‌వర్క్‌లకు సంబంధించిన గుప్త సమాచారం కూడా వీటిలో దొరకవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పత్రాల ఆవిష్కరణ పట్ల అర్జెంటీనా సుప్రీంకోర్టు అధ్యక్షుడు హొరాసియో రోసాట్టి తీవ్రంగా స్పందించారు. ఈ పత్రాలలోని విషయాలను అత్యంత క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పరిశోధన ద్వారా రెండో ప్రపంచ యుద్ధ సమయంలో దక్షిణ అమెరికాలో నాజీ కార్యకలాపాలపై, ముఖ్యంగా వాటి ప్రచారం, ఆర్థిక వనరులపై మరిన్ని లోతైన ఆధారాలు లభించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే, అర్జెంటీనా 1944 వరకు రెండో ప్రపంచ యుద్ధంలో తటస్థ వైఖరిని అవలంబించింది. అదే సమయంలో నాజీల అరాచకాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించిన పెద్ద సంఖ్యలో యూదులకు ఆశ్రయం కల్పించింది. 1933 నుండి 1954 మధ్య కాలంలో సుమారు 40,000 మంది యూదులు అర్జెంటీనాలో శరణాగ తులయ్యారు.ప్రస్తుతం, బయటపడిన ఈ నాజీ పత్రాలన్నింటినీ అధికారులు అత్యంత జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించారు. వాటి సంరక్షణ బాధ్యతలను పర్యవేక్షించడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఈ పత్రాల అధ్యయనం పూర్తయితే, రెండో ప్రపంచ యుద్ధ చరిత్రలోని ఎన్నో అస్పష్టంగా ఉన్న కోణాలు వెలుగులోకి వస్తాయని, నాజీల కార్యకలాపాలపై మరింత స్పష్టత వస్తుందని విశ్వసిస్తున్నారు

# పాక్ కి అణుబాంబు ఆపరేషన్ తెలియదా

**న్యూఢిల్లీ:**పాకిస్థాన్. ప్రతీ నిత్యం భారత్ మీద పడి ఏడిచే దాయాది దేశం. భారత్ ఏ ఆయుధం కొంటే తన దగ్గర అదే ఉండాలని తాపత్రయపడే నైజం కలిగిన దేశం. అయినా సరే చవక రకం ఆయుధాలనే తన వద్ద పోగు చేసుకుని అక్కడికి ఏదో భారత్ ని జయించేసినట్లు కలలు కంటున్న ఒక పిచ్చి ఉన్మాద దేశం.ఇక పాకిస్థాన్ నోట తరచూ వచ్చే మాట ఒకటి ఉంది. మా దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయని. అవి వందకు పైగా ఉన్నాయని కూడా చాలా గొప్పగా చెప్పుకుంటుంది. అంతే కాదు కేవలం భారత్ కోసమే వాటిని దాచి ఉంచామని చెబుతుంది. భారత్ మీద అలా తన పగను చాటుకుంటుంది. అయితే పాక్ వద్ద ఎన్ని అణ్వాయుధాలు ఉన్నాయి ఎక్కడ ఉన్నాయంటే దానికి తలో రకమైన జవాబు వస్తుంది.మరో విషయం ఏమిటి అంటే పాక్ అణ్వాయుధాల గుట్టు ఏంటో వాటి సత్తా ఏంటో కూడా చాలా మందికి తెలుసు అంటున్నారు. పాక్ భారత్ ల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు పెరిగి పెద్దవి అయ్యాయి. అవి యుద్ధం దాకా దారి తీసేలా సీన్ ఉంది. పాక్ ప్రధాని



అయితే అణు ఆయుధాల విషయంలో ఆరా తీసారు అన్న ప్రచారం సాగింది.ఈ నేపథ్యంలో సరికొత్త చర్చ వస్తోంది. అసలు పాక్ కి అణ్వాయుధాలను ఎలా వాడాలో తెలియదు అని. నిజానికి అణ్వాయుధాలు ఉంటే సరిపోదు, వాటిని చాలా చక్కగా ఆపరేషన్ చేయాలి. సరైన విధంగా టార్గెట్ చేయాలి. లేకపోతే ఉన్న కొంపకే నిప్పు అంటుకుంటుంది. లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.అంతా ఒక విధమైన సామర్థ్యంతో చేయాల్సిన పని. ఇక అణు ఆయుధాలు అంటే అగ్గి పుల్ల కాదు ఇలా గీసి అలా విసిరేయడానికి, వాటిని ప్రయోగించడానికి ఒక ఎక్సర్ సైజ్ ఉంటుంది. కొంత వ్యవధి కూడా పడుతుంది. ఈ క్రమంలో పాక్ కి అణు ఆయుధాలు ఎలా వాడాలో తెలియదని సరిగ్గా లక్ష్యాలను గురి చూసి ప్రయోగించే సత్తా లేదని దౌత్య నిపుణులు అంటున్నారు. ఏదో తన వద్ద అణు ఆయుధాలు ఉన్నాయని చెప్పుకోవడానికి చిన్న పిల్లల మాదిరిగా సంబరపడడానికే పాక్ ఇలా చేస్తోంది అని అంటున్నారు.ఇక ఎయిర్ సర్జికల్స్ చేసిన భారత దళాలు పాక్ లోని అన్ని మూలల్లోకి వెళ్ళి మరీ బాంబు దాడులు చేశారు. మరి కొద్ది దూరంలో పాక్ అణు ఆయుధ భాండాగారం ఉంది అనగా ఆ దగ్గరలో కూడా ఇండియన్ ఎయిర్ సర్జికల్స్ జరిగాయట. దాంతో తత్తరపాటుతో బిత్తరపోవడం పాక్ వంతు అయింది అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే కనుక పాక్ కి మరేమీ తెలియవని అంటున్నారు.


# పాక్ విషయంలో భారత్ కు బలోచిస్తాన్ కీలక సూచన



**న్యూఢిల్లీ:**ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) స్పందించింది. ఈ సందర్భంగా భారత్ కు కీలక సూచన చేసింది. తాజా నిర్ణయం వెనుక పాక్ ఉద్దేశం ఇదేనని వెల్లడించింది!అవును... భారత్ - పాక్ మధ్య కాల్పుల విరమణ కుదిరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా స్పందించిన బీఎల్ఏ.. పాకిస్థాన్ ఊసరవెల్లి అని, దాని మాటలు నమ్మొద్దని.. పాక్ వినిపించే శాంతి, సోదరభావం, కాల్పుల విరమణ వంటి ప్రవచనాలన్నీ కేవలం మోసాలని.. అవి యుద్ధ వ్యూహాలని.. పాకిస్థాన్ తో అప్రమత్తంగా ఉండాలని చెప్పింది.ఇదే సమయంలో విదేశీ మద్దతు ఉన్న సంస్థగా, పోరాటంగా చూస్తూ వారిపై వస్తోన్న విమర్శలపైనా బీఎల్ఏ స్పందించింది. ఇందులో భాగంగా.. తాము కీలుబొమ్మలం కాదని, రిమోట్ తో తమను ఆడించలేరని.. ఈ ప్రాంతానికి సంబంధించి అన్ని విషయా ల్లోనూ తమకు సరైన స్థానం ఉందని తెలిపింది. తమది డైనమిక్ పార్టీ అని చెప్పుకుంది.కాగా... భారత్ - పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో బలోచిస్థాన్ ప్రావిన్స్ లోని కాలత్ జిల్లా మంగోచర్ పట్టణాన్ని తాము స్వాధీనం చేసుకున్నట్లు బీఎల్ఏ శనివారం ప్రకటించిన సంగతి తెలిసిందే. శుక్రవారం కూడా వీరి దాడిలో పాక్ సైనికులు 22 మంది మరణించినట్లు వార్తలొచ్చాయి.వాస్తవానికి ప్రత్యేక దేశంగా ఏర్పడాలని పాకిస్థాన్ లోని బలోచిస్థాన్ ప్రావిన్స్ లోని ప్రజలు కొన్ని దశాబ్ధాలుగా పోరాడుతున్నారు. ఇక్కడ బొగ్గు, బంగారం, చమురు, రాగి, సహజ వాయు నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి. ఫలితంగా... పాక్ ఖజానా నిండుతోంది. అయితే... ఇక్కడ వ్యవ సాయానికి ఆమోదయోగ్యత తక్కువ. కారణం.. ఇక్కడ కఠినమైన ఎడారి ఉంటుంది.దీంతో.. పేదరికం పెరిగింది.. జనాభా తక్కువై పోయింది.. అభివృద్ధికి దూరమైపోయింది.. ఈ నేపథ్యంలోనే రాజకీయ అనిశ్చితి నెలకొని, వేర్పాటువాదులు శక్తిమం తులయ్యారు. ఇప్పుడు పాక్ ను వణికిస్తున్నారు.

# యునెస్కో గుర్తింపు పొందిన రామప్పను విధ్వంసం చేసే కుట్ర

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపైన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకతీయుల కాలంనాటి చారిత్రక కట్టడం, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప కట్టడం పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. రామప్ప పరిసరాలలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేయాలన్న ఆలోచనలో ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు.రామప్ప పరిసరాలలో జియాలాజికల్ సర్వేపై అనుమానం
ఇటీవల రామప్ప పరిసరాలలో జియాలాజికల్ సర్వే నిర్వహించడం పైన ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మళ్లీ కుట్ర చేస్తూ యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయ కళా సంపద రామప్ప దేవాలయాన్ని, రామప్ప సరస్సును విధ్వంసం చేసే కుట్ర జరుగుతుందని నర్సంపేట



మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. దీన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. వ్యతిరేకిస్తుంది అని తేల్చి చెప్పారు.గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రామప్ప పరిసరాల్లో బొగ్గు మైనింగ్ గురించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన తెస్తే తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బొగ్గు నిల్వలు అక్కడ లేవని సాధారణ బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయని చరిత్ర కలిగిన రామప్ప సరస్సు, దేవాలయం విధ్వంసానికి గురయ్యే అవకాశం ఉన్నందున దానిని ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేసీఆర్ వ్యతిరేకించారని పేర్కొన్నారు.ఓపెన్ కాస్ట్ చేస్తే రామప్ప ఆలయం, చెరువుకు ప్రమాదంకెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లో దేవాదుల ఫేజ్ రెడ్డి గుర్తు చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వివిధ కార్మిక సంఘాల నుండి సిఐటియు లో చేరిక



**వరంగల్ జిల్లా: మే. 12.** వరంగల్ ఎంజీఎం సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో. ఎండీ మహబూబ్ పాషా నాయకత్వంలో వివిధ కార్మిక సంఘాల నుండి 50 మంది ఆటో కార్మికులు సిఐటియులో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి,ఎం సాగర్ హాజరై మాట్లాడుతూ.. సిఐటియు హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తుంది న్నారు.రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని, తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని, మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ నిరంతరం ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని, ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సార్వత్రిక సమ్మెలో ఆటో ఆటో కార్మికులందరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మదర్, షేక్ లతీఫ్, ఎండి గఫూర్, ఎండి హంజత్, సుమంత్, శ్రీనివాస్,ఎస్ డి యాకు పాషా, కనుక స్వామి, దేవేందర్, జానీ, ఎండి హమీద్,ఎస్ కె దస్తగీర్, ఇమ్రాన్, వెంకట్, నారాయణ యాదవ్, వహీద్ ,హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**-నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిన సిఐటియు మండల కన్వీనర్ జన్ను రమేష్**



**చెన్నారావుపేట: 12 మే** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 2025 మే 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ జన్ను రమేష్ పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ: పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరికీ ఉందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు.లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడానికి హక్కులు కలిగనటం అవుతాయన్నారు. ఎనిమిది గంటల పని దినం పోయి 12 గంటల పని దినం వస్తుందని, కార్మికుల హక్కులు కాలరాయబడి దుర్భర పరిస్థితులలోకి నెట్టబ దతారన్నారు. కాబట్టి లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, వ్యవసాయ, ఉపాధి కూలీలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న మే 20 సార్వత్రిక సమ్మెలో సిఐటియు కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, జిపి కార్మికులు, కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి.పి కార్యదర్శి అబ్బాదాసి అశోక్, దూదయ్య , రాజు, రవి, తిరుపతి, సాయి చందు, ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**జోగులాంబ గద్వాల. అలంపూర్ మే 12** తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్‌సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తెలియజేశారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ (డ్రాఫ్ట్ మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత కలిగి ఉండాలన్నారు.దరఖాస్తు విధానం దరఖాస్తు ఫారం, (ప్రాస్పెక్టస్లు 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు.దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే) అర్హులైన అభ్యర్థులు ఓ.సి.అభ్యర్థులకు రూ.10,000/-బి.సి.అభ్యర్థులకు రూ.5,000/- ఎస్. సి./ ఎస్.టి.అభ్యర్థులకు రూ.2,500/- ఫీజు పురుషులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను పోలీస్ సమక్షంలో పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



**జోగులాంబ గద్వాల. అలంపూర్ మే 12** : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 అర్జీలను జిల్లా ఎస్పీ డి.ఎస్పీ మొగిలయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లను, పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.సోమవారం వచ్చిన ఫిర్యాదులలోవడ్డీకి డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని -02 ఫిర్యాదులు.భూ వివాదాలకు సంబంధించి -02 ఫిర్యాదులు హెూటల్ ను కూల్చాడని -01 ఫిర్యాదు.ఇతర అంశాలకు సంబంధించి -04 ఫిర్యాదులు రావడం జరిగింది.

## రెవెన్యూ సదస్సు పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

**గత 20 సంవత్సరాలుగా సమస్యలకు ఈ ప్రభుత్వం వేగవంతంగా పరిష్కారం చేస్తుందని ఆశిస్తున్న గ్రామస్తులు**



**వర్ధన్నపేట ప్రతినిధి: మే 12,**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమన్నపేట, రామవరం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ భూ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను, ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారి దరఖాస్తులను ప్రతిదీ వాస్తవ విచారణ జరిపి కాస్త కాలంలో ఉన్నవారికి వెంటనే పట్టా పాస్ పుస్తకం మార్పులు చేర్పులు అవకతవకలను సరిచేయాలని సిబ్బందిని కోరారు.రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్లను పనితీరును కలెక్టర్ పరిశీలించారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ విజయ్ సాగర్, పర్యవేక్షకులు. డి ఏ ఓ రమేష్. డిటి రాజేశ్వరరావు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ అసిఫ్,మండల సర్వేయర్ గీతరాణి,సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమారి,జూనియర్ అసిస్టెంట్ అశోక్, రాకేష్ అరుణ్,రంజిత్, రికార్డు అసిస్టెంట్ సంపత్,నరేష్, ఉపేందర్, ధరణి ఆపరేటర్ సంపత్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకట్ రెడ్డి



**గుర్రంపోడు:మే 12,**
:గుర్రంపోడు మండలంలోని వట్టి కోడు గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని వట్టికోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గుర్రంపోడు ఎంపీడీవో మంజులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కత్తి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వట్టికోడు గ్రామపంచాయతీలో కొంతమంది కమిటీ సభ్యులమని చెప్పుకొని అనర్హులకు ఇందిరమ్మండ్లను కేటాయించారని నిజంగా అర్హులైన వారికి ఇండ్లను కేటాయించలేదని అధికారులు వట్టికోడు గ్రామానికి వచ్చి గ్రామసభ ఏర్పాటు చేసి అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వట్టికోడు గ్రామస్తులు కత్తి పెద్ద వెంకటరెడ్డి, తలారి సురేష్,పోలేని శ్రీను, పోలేని విజయ్,పోలేని పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలను పట్టుకున్న పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల: మే 12** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం,పది లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన గండికోట కనకయ్య కొలనూరు గ్రామం, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ,గ్రామాలలో పేకాట, కోడి పందాలు, ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్సై ఫోన్ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, ఏ ఎస్సై రత్నాకర్, కానిస్టేబుల్ రాజు, రాజేందర్,అశోక్ లు పాల్గొన్నారు.

## మండలంలో 32 కోట్ల 78 లక్షల రూపాయల నిధులతో చెక్ డ్యాం, హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు

**-నిధుల మంజూరు, ప్రత్యేక జీవో ఏర్పాటుకు గత ప్రభుత్వం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి అని బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బాల్నే వెంకన్న అన్నారు**



**చెన్నారావుపేట: 12 మే :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో నూతనంగా 32 కోట్ల 78 లక్షల రూపాయల నిధులతో చెక్ డ్యాం, హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు నేపథ్యంలో గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి అని బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.మండలంలోనితిమ్మరాయినిపహాడ్ నుండి రంగాపూర్ రోడ్డు మున్నేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అంచనా వ్యయం రూ.7 కోట్లు.బొజెరువు నుండి ధర్మరావుపేట మున్నేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అంచనా వ్యయం రూ.7 కోట్లు.చెన్నారావుపేట మండల కేంద్రం సమీపంలో మున్నేరు వాగుపై చెక్ డ్యాం కమ్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి అంచనా వ్యయం రూ.18 కోట్ల 78 లక్షల నిధులు మంజూరైనట్లు బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ బాల్నే వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మండల యూత్ ఇంచార్జ్ కంది కృష్ణ చైతన్య, కుండే మల్లయ్య, రఫీ, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మండల నాయకులు కొండవీటి ప్రదీప్ కుమార్, గఫర్, రమేష్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్, ములుక సాంబయ్య, గట్ల కిష్టయ్య, భూక్య కిషన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నైటింగేల్ ఫ్లోరెన్స్ కు కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన వైద్య బృందం



**కల్వకుర్తి:మే12,** అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించార.
దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నర్సింగ్ కేర్ వ్యవస్థను స్థాపించడానికి మూల కారణమైన నైటింగేల్ ఫ్లోరెన్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి జన్మదినం సందర్భంగా జరుపుకునే ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని గుర్తు చేస్తూ,కొవ్వొత్తులతో వైద్య బృందం ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ శివరాం మాట్లాడుతూ ప్రపంచ వైద్య వ్యవస్థలోనే అత్యంత ప్రావీణ్యత కనబరిచే నర్సింగ్ ఆఫీసర్స్,ఇప్పటికీ ఇంత మొత్తంలో ఉండటానికి కారణం నైటింగేల్ ఫ్లోరెన్స్ అని,వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
పగలు,రాత్రి అని తేడా లేకుండా నిరంతరం వైద్య వ్యవస్థలో గర్భిణీలకు కాన్పులు చేస్తూ,వైద్యులు సూచించిన ట్రీట్మెంట్ సకాలంలో ఇస్తూ,ఆపరేషన్ అయినవారికి,గాయపడిన వారికి ఇన్ఫెక్షన్ రాకుండా డ్రెస్సింగ్ పనులు చేస్తూ ఆసుపత్రిలో కీలకమైన పాత్ర నర్సులు పోషిస్తున్నారని తెలిపారుఈ సందర్భంగా నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ శిరోమణి మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బందులను పని మను షు లుగా కాకుండా నర్సింగ్ ఆఫీసర్ లుగా గుర్తించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలి పా రు..కార్యక్రమంలో డాక్టర్ యశోద, డాక్టర్ విష్ణు,డాక్టర్ పాండురంగ, డాక్టర్ స్వప్న,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ బాలమణి,జాయ్ మెర్సీ, సునీత,నర్సింగ్ ఆఫీసర్ లు,ఫార్మసిస్ట్ మైకేల్ మనో హర్ ల్యాబ్ సిబ్బంది భారతి,రహీం,రఘు ఆరోగ్య మిత్ర బృందం,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సంపేట డిపో నుండి సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**-ఈ నెల 15 నుండి 26 వరకు కాళేశ్వరంలో జరగబోయే సరస్వతీ పుష్కరాలకు నర్సంపేట డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ తెలిపారు**




**నర్సంపేట: 12 మే** కాళేశ్వరంలో జరగబోయే సరస్వతీ పుష్కరాలకు ఈ నెల 15వ తారీకు నుండి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ సోమవారం తెలిపారు.సరస్వతి పుష్కరాలు 2025 మే 15 నుండి 26 వరకు తెలంగాణలోని కాళేశ్వరంలో జరుగుతాయి.సరస్వతి నదిలో పవిత్ర స్నానాలు చేయడం, దైవిక ఆశీర్వాదాలను తెస్తుందని, పాపాలను కడిగివేస్తుందని నమ్ముతూ భక్తులు స్నానాలు చేస్తారు.ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే అరుదైన పండుగ.ఇట్టి సదావకాశాన్ని భక్తులు వినియోగించుకోగలరని కోరారు.

## జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్లలో లైన్స్ క్లబ్ వారిచే అన్నమయ్య జయంతి బుద్ధ పూర్ణిమ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు



**సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల :మే 13,**
సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల లో వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థుల కోసం ప్రముఖ తెలుగు పదకవితా పితామహుడు అన్నమయ్య జయంతిని - బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించ బడినవి. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ.. అన్నమయ్య సంకీర్తలు తెలుగు సాహిత్యానికి తరగనినిధి అని, అంతేకాక నాడు సమాజంలో నెలకొన్న అసమానతలను నిరసిస్తూ తన రచనలద్వారా అన్నమయ్య"సమత"ను బోధించారన్నారు.అవి సమకాలీన సమాజానికి సైతం వర్తిస్తాయన్నారు. విద్యార్థులు మాతృభాష తెలుగు పై పట్టుసాధిస్తే ఇతర భాషలు సబ్జెక్టులు నేర్చుకోవడం సులువవుతుందని, చేతివ్రాత, ఉచ్చారణలో కళ దాగుందని వాటిల్లో నైపుణ్యం సాధించాలని కోరారు. తమతమ అభిరుచి మేరకు కళలు అభ్యసించాలని తద్వారా విద్యార్థులు సాంస్కృతిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. జోన్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. అన్నమయ్య సంకీర్తనలు సామాన్యుల మనసుకు హత్తుకునేలా ఉండే వినూత్నత కలిగి ఉండటం విశేషం అన్నారు. ఆయన రాసిన సుమారు 32,000 సంకీర్తనలు ప్రజలలో సమానత్వ భావనను, సమాజ మార్పును ప్రేరేపించాయన్నారు. అలాగే బుద్ధుని ఆదర్శాలను అనుసరించి, సహనంతో జీవితాన్ని గడిపితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు గుండా సత్యనారాయణ, సూరిబాబు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళ నాగార్జున సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకర్, ఉపాధ్యాయులు ఎం యాదగిరి, నగేష్, ఎం నాగమణి, ఎం బాలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ బాధితులు కొబ్బరినీళ్ళు తాగొచ్చా



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధి అయిన డయాబెటిస్ మన శరీరంలోని అన్ని ఆర్గాన్స్ పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. డయాబెటిస్ బారిన పడినవారు జాగ్రత్త తీసుకో కుంటే తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.డయాబెటిస్ బాధితులూ జాగ్రత్త ముఖ్యంగా డయాబెటిస్ బాధితులు దీర్ఘకాలంలో గుండెజబ్బులను, మూత్రపిండాల వ్యాధులను, నరాల సంబంధిత జబ్బులను, కంటి చూపు కోల్పోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అందుకే డయాబెటిస్ బారిన పడినవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతారు. జీవనశైలి మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆహారపు అలవాట్లు చెపుతారు.

# పెబ్బేరు లో ఘనంగా అంతర్జాతీయ స్టాఫ్ నర్సింగ్ దినోత్సవము



**పెబ్బేరు:-** పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ దినోత్సవాన్ని వైద్యాధికారి ప్రవళిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్లు ఊర్మిళ,చరిత,బాలమణి, కేతవత్ కృష్ణ మొదలగు సిబ్బందిని మండల వైద్యాధికారి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పార్వతి, హెల్త్ అసిస్టెంట్ లు రాజశేఖర్,తిరుపతయ్య,ఎఎన్ఎం వెంకటమ్మ, ఫార్మసి ఆఫీసర్ కుమారి,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు,అటెండర్ సూర్య బాబు,గౌరీ,108 సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## వైశాఖ బుద్ధ పౌర్ణమి 25 69 బుద్ధుడు జయంతి ఉత్సవాలు బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా బౌద్ధుడి జయంతో ఉత్సవాలు ప్రారంభంధించారు





**నేలకొండపల్లి మే 12** నేలకొండపల్లి వైశాఖ బుద్ధ పౌర్ణమి 25 69 బుద్ధుడి జయంతి మహోత్సవం సందర్భంగా బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా బుద్ధుడి జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి సెంటర్ నుండి బౌద్ధ స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం బౌద్ధ స్తూపం వద్ద బుద్ధ వందనం పంచ శీల చదివి బుద్ధుడి జయంతో ఉత్సవాలను ప్రారంభించారు బుద్ధుడి జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షతన జరిగిన సభలు బైరి నరేష్ రెంజర్ల రాజేష్ పాల్గొని ప్రధాన వ్యక్తులుగా పాల్గొని నేలకొండపల్లి బౌద్ధ స్తూప నిర్వహణ సరగ చెయ్యక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని వచ్చే బురుద్దుడి వచ్చే బుద్ధుడి ఉత్సవాలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి అభివృద్ధి పనులను చేశాలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పని చేయించాలని తెలపగా బైరి నరేష్ బౌద్ధ విధానాల గురించి ఆచరణలో పెట్టాల్సిన బాధితుల గురించి రెండు గంటలపాటు బోధించారు ఈ కార్యక్రమంలో బి ఎస్ ఐ అధ్యక్షుడు పెద్ద పాక వెంకట్ గౌరవ అతిథులు జి రాజేశ్వరరావు ఈదయ్య బసవయ్య పత్తిపాటి వెంకటేశ్వర్లు మీసాల రామచందర్ పీవీ సిద్ధార్థ పొడగంటి రాంబా బుసంపత్ వనం మహేందర్ పాల్గొన్నారు

## శ్రీ మార్కండేయ స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ ప్రతినిధి:-** దేవరకొండ పట్టణ కేంద్రంలో శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకోని,వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సమ్మె జయప్రదం చేయండి. సీ పి ఐ




**వేలేరుపాడు మండలం. ఏలూరు జిల్లా. మే 12.** ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐ ఎఫ్ టి యు సంఘాల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా నాయకులు కారం దారయ్య, సిఐటియు మడివి దుర్గారావు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోరుతూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు అందరూ మద్దతు పలకాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను అనేక ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. దేశవ్యాప్త సమ్మె ప్రభుత్వాల కు కనువిప్పు కలిగేలా ఉండాలన్నారు కార్మి కులు, ఉద్యోగులు, వ్యవసాయ కూలీలు, రైతు లు వ్యాపారస్తులు అందరూ ఈ సమ్మెలో పాల్గొ నాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ధర్మాల రమేష్, ఏఐటియుసి జిల్లా నాయకులు కౌవులూరి సైదా, రమాదేవి, వెంకటలక్ష్మి, ఆటో యూని యన్ జిల్లా ఉపాధ్యక్షులు కురిమెల్ల శ్రీను, సిఐటియు

# మరణించిన వారి కుటుంబాలకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం

**నియోజకవర్గంలో మరణించిన వారి కుటుంబాలకు పది వేలు అందజేత మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ**



**/ నేలకొండపల్లి మే 12** నేలకొండపల్లి లో మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మృతుల కుటుంబాలకు స్థానిక నాయకులు తో పది వేల సహాయాన్ని అందజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,నెల్లూరి భద్రయ్య,బొడ్డు బొంద య్య,వంగవీటి నాగేశ్వరరావు,మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, వేగినాటి లక్ష్మీ నరసయ్య,లక్కం కొండలు, వెంకటేశ్వర్లు, కడియాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు .మరణించిన వారి వివరాలు నేలకొండపల్లి చిన్నబోయిన అలివేలమ్మ చిలకల వెంకన్న. తుమ్మల దేవేందర్ చెరువుమా దారం. సత్యాల లక్ష్మీ నాచేపల్లి రేగళ్ల పిచ్చయ్య. కొత్త కొత్తూరు రామవరపు లక్ష్మిబోదులబండ ఎస్ కే ఖాజాబీ గండారపు రాములు రామచంద్రాపురం కాలపంగి వీరమ్మ కొరట్లగూడెం వంగూరి దేవరాజ్ బచ్చలకూరి అయోధ్య కొనాయి గూడెందారా వీరస్వా మిపల్లెలమనీషా ఆచార్లగూడెం మార్తి సీతమ్మ పులిమి తులిశమ్మ

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు అధిక ఆదాయం

**-పెబ్బేరు మండల ఉద్యాన అధికారి కృష్ణ.**



**,పెబ్బేరు:-** రైతులు పండించే పంటలలో ఆయిల్ పంట సాగుతో అదికాదాయాన్ని పొందవచ్చని పెబ్బేరు మండలం ఉద్యాన అధికారి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు రైతులకు తెలుపుతూ బోరు లేదా బావితో నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ పంట వేసినట్లయితే మూడవ సంవత్సరం నుండి పంట కోత మొదలవుతుందని, నెలకు రెండుసార్లు పంట కోతకు వస్తుందని,ఈ విధంగా 25 నుంచి 30 సంవత్సరాల వరకు పంట దిగుబడి పొందవచ్చని తెలిపారు. మరియు పండించిన పంటను ప్రభుత్వం నిర్దేశించిన కంపెనీ ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్దేశించిన ధరకే కొనుగోలు చేస్తుందని,సంవత్సరం పొడుగునా ఒక ఎకరా కి లక్షా యాభై వేల నుంచి రెండు లక్షల వరకు ఆదాయం పొందవచ్చున్నారు. పంట అధిక దిగుబడికై ఉద్యాన శాఖ మరియు ఆయిల్ కంపెనీ అధికారులు నిరంతరం పర్యవేక్షించి తగిన సలహాలు,సూచనలు ఇస్తారు. పంట పెట్టుబడి మరియు సాగుకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో పాటు మొక్కలు మరియు డ్రిప్ పరికరాలు సబ్సిడీలో అందుతాయన్నారు. ఆయిల్ ఫామ్ మరియు అంతర పంటల నిర్వహణ ఖర్చుల కోసం ఎకరాకు నాలుగు వేల రెండు వందల చొప్పున నాలుగు సంవత్సరాల వరకు సబ్సిడీ నగదును రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయబడునని ఉద్యాన అధికారి కృష్ణ తెలిపారు. మరిన్ని వివరాల కొరకై పెబ్బేరు మండలం ఉద్యాన అధికారి కృష్ణ 8977714304 అను నెంబర్ లో కార్యాలయం పని దినాలలో సంప్రదించగలరని కోరారు.

# ఘనంగా దేవరకొండ ఆదిత్య కాలనీలో మాతృ దినోత్సవ వేడుకలు

**అమ్మ ప్రేమను కొనియాడిన మహిళలు కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు త్యాగానికి మారుపేరు అమ్మ**

**దేవరకొండ ప్రతినిధి :-** మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఆదిత్య కాలనీలో మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేక్ కోసి శుభాకాంక్షలు. త్యాగానికి మారుపేరు అమ్మ, స్వార్థం ఎరుగని అమ్మ, బిడ్డల కోసం తన ఊపిరి ఉన్నంతవరకు తోడునీడగా ఉంటుందని వారు పేర్కొన్నారు. నవ మాసాలు మోసి కానీ పెంచి పెద్ద చేసే తల్లి ఎప్పుడు మరవరాదని అమ్మను మించిన దైవం ఈ ప్రపంచంలో లేదని అడగకముందే ఆకలిని తీర్చే అమ్మ ఎన్ని జన్మలైనా మరువలేమని పేర్కొన్నారు. బిడ్డల పట్ల అమ్మ చూపించే ప్రేమ ఎన్ని జన్మలైనా తీర్చుకోలేమని అమ్మ ఉన్నప్పుడే దగ్గరగా ఉండాలని అమ్మ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఃని అర్చన , కుకుడాల వరలక్ష్మి, సన్నాడి విజయలక్ష్మి, చేపూరి మంజుల, సన్నాడి లావణ్య, జక్కుల తిరుపతమ్మ, మునిని వేదాన్షి, మనస్విని ,శివాని, మునిని వేణు, కుకుడాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అధికారం ఉందనే అహంకారం లేదు

**గెలిచినా ఓడినా జనం బాట వీడలేదు పేదల కష్టాలు తెలిసిన నాయకుడులి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన సామాన్యుడు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ ప్రతినిధి:-** దేవరకొండ మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం తూర్పుపల్లి నుండి కొమ్మేపల్లి వరకు 2.70 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం మహబూబ్ నగర్ జాతీయ రహదారి నుండి దౌరాజ్ తండా వరకు 1.60 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, దేవరకొండ నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను, కాంట్రాక్టర్ లను సూచించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించి,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అద్యక్షురాలు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రాజు గౌడ్,మాజీ సర్పంచులు నాగరాజు, నర్య నాయక్, రాజ్ కుమార్,ఎంపిడిఓ డానియల్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్ నాయక్,నాయకులు అంజి గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి,మే 12** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645 లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన రాజు సర్వే నెంబర్ 113ఏ/1 లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని, తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు..



**అరకులోయ:** అరకులోయ దేశం కోసం, దేశ రక్షణ కోసం, శత్రుదేశంతో పోరాడి అసువులు gccబాసిన వీర జవాన్ మురళి నాయక్ కు అరకులోయ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన త్యాగాన్ని కొనియా డారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ తెల గంజి సోమేశ్వరరావు మాట్లాడుతూ వీరుడు ధీరుడు మురళి నాయక్ ఎన్నటికీ మన మధ్య మన హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసి ఎందరో మనసులను దోచుకున్నారని ఆయన మహోన్నత వ్యక్తే కాకుండా దేశం గర్వించదగ్గ వీరుడని కితాబులు ఇచ్చారు. మురళి నాయక్ ప్రాణ త్యాగం ఎందరో వీరులలో ధైర్యాన్ని మనో ధైర్యాన్నీ నింపిందని,నేడు యువకులు పాకిస్థాన్ పై యుద్ధం చేయడానికి కథనోత్సవంతో ఉన్నారని ఆయన అన్నారు.ఒక సైనికుకుడు మరణిస్తే వందలాది సైనికులు ప్రాణాలు కోల్పోవడానికి సిద్ధముగా ఉంటారని ఆయన అన్నారు. వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సెల్ చైర్మన్ ప్రవీణ్,మండల అధ్యక్షు లు పాంగి గంగాధర్, ఆదివాసి నిరుద్యోగ సంఘం నాయకులు పాచిపెంట చిన్నస్వామి,ప్రసన్నకుమార్,బుజ్జిబాబు,రాజ్ కుమార్ ,నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లూరి" స్మృతి.. ఆ పై క్రీడా స్ఫూర్తి..!

### హట్టహాసంగా ప్రారంభమైన అల్లూరి క్రికెట్ టోర్నమెంట్



**కొయ్యూరు:**ఒకవైపు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుని స్మరించుకుంటూనే, మరోవైపు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెం ట్ నిర్వహణ లక్ష్యమని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, కొయ్యూరు సీఐ వెంకటరమణ తదితర వక్తలు అభిప్రాయపడ్డారు. అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన కొయ్యూరులో సోమవారం జిల్లాస్థాయి అల్లూరి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారం భించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ- సమస్యలపై అల్లూరి సీతారామరాజు పోరాటం చేసిన తీరును గుర్తించి, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి ప్రసాద్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ప్రారంభంలో ముఖ్య అతిథులుగా సిఐ వెంకటరమణ, ఎంపీపీ రమేష్, టిడిపి నేత దుచ్చరి చిట్టిబాబు స్థానిక సర్పంచ్ నత్తూరు సోమన్న దొర, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, స్థానిక చిడిపాలెం ఎంపీటీసీ పిల్ల గంగాభవాని, ఐటీడీపీ ఇంచార్జ్ కురుజు శ్రీనుబాబు, అలానే అల్లూరు యూత్ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, బి.శివరామరాజు, అంబటి నూకరాజు, వేణు, లవకుశ, వీర, సమీ, బబ్బు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సోమవారం జరిగిన మొదటి మ్యాచ్ లో ఏవైసీబీ వర్సెస్ చింతపల్లి టీచర్స్ టీమ్ ల మధ్య జరిగిన హెూరాహెూరీ మ్యాచ్ లో మ్యాచ్ లో చింతపల్లి టీం మొదట బ్యాటింగ్ చేసి 93 పరుగులకు ఆల్ అవుట్ అవ్వగా తదుపరి రెండో బ్యాటింగ్ చేసిన ఏవైసీ బి 75 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఈ మ్యాచ్ లో చింతపల్లి టీం నుంచి వినోద్ 50 పరుగులు చేసి, రెండు వికెట్లు తీసి మాన్ అఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు.

# నాటుసారా తయారీని విడిచిపెట్టిన వారిజీవితాల్లో నవోదయం

### ప్రత్యమ్నాయ ఉపాధికల్పనకు చర్యలు..
### వారంరోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలి
### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



**ఏలూరు:**-నాటుసారా తయారీ, అమ్మకాలు సంపూర్ణం గా స్వస్తిపలికిన వారికి ప్రత్యమ్నాయ ఉపాధి కల్పించే చర్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నాటుసారా తయారీని విడిచి పెట్టినవారికి ఉపాధి కార్యక్రమాలు నిర్వహణపై ఎక్సైజ్, వివిధ సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా గుర్తించిన అర్హులైన వారికి ప్రత్యమ్నా యంగా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా డిఆర్డిఏ, వ్యవసాయ, ఉధ్యానశాఖ, పశు సంవర్ధకశాఖ, సెట్ వెల్, స్కిల్ డెవలప్ మెంట్, జిల్లా పరిశ్రమల శాఖ, బి.సి. కార్పోరేషన్, తదితర శాఖల అధికారులు ఎక్సైజ్ అధికారులతో చర్చించి వారంలోగా తుది జాబితా తయారుచేసి నాటుసారా తయారీకి స్వస్తిపలికిన కుటుంబాలకు జీవనోపాధి మార్గం చూపించాలని ఆదేశించారు. ఆకుటుంబాల అందరిని సమావేశ పరిచి వారు ఏ ఉపాధిమార్గం ఎంచుకున్నారో జాబితా రూపొందించాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించి వారికి రుణాలు ఇప్పించేందుకు ఎల్డిఎమ్ తదుపరి చర్యలు తీసుకోవా లన్నారు.నాటుసారా తయారీదారులలో ప్రత్యమ్నాయ జీవనోపాధి కల్పించి మార్పు తీసుకురావాలని నవోదయం-2.0 భాగంగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, లైజన్ ఆఫీసర్ షేక్ రమేష్, పలువురు ఎక్సైజ్ సిఐలు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ డి. నీలాద్రి, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, పాల్గొన్నారు.

# పిడుగు పడి నాలుగు గేదెలు మృతి



**గోపాలపురం :** వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఫలితం గా ఆకాశంలో మేఘాలు కమ్ముకున్నాయి. ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. విపరీతమైన గాలులు వీచి, పిడుగులు పడడంతో స్థానిక పెద్ద గూడెంకు వాసి అయిన అక్క బత్తుల పెద్ద వెంకటేశు కు చెందిన నాలుగు పెయ్యి దూడలు మృత్యువాత పడ్డాయి. దూడలపై పిడుగు పడటంతో నాలుగు ఒక్కసారిగా మృతిచెందాయని బాధితులు కంటతడి పెడుతున్నాడు. తనకు ఇవే ఆధారం అని ప్రస్తుతం తన పరిస్థితి ఏమిటని కన్నీరు మున్నీర వుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే పిడుగుపాటు కారణంగా మృతి చెందాయి అన్న విషయం తెలుసుకున్న స్థానికులు తండోపతండాలుగా తరలివచ్చి మృతి చెందిన దూడలను చూచి విచారం వ్యక్తం చేస్తున్నారు.

# గాలి బేవస్వం వృక్షాలు నేలమట్టం



**గోపాలపురం** వాతా వరణం లో మార్పులు కారణం గా మండల వ్యాప్తంగా సోమవా రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గాలులు విపరీతంగా వీచడంతో పలుచోట్ల రోడ్డు వెంబడి ఉన్న వృక్షాలు నేలకొరిగాయి. విరిగిన చెట్లు కొమ్మలు రహదారిపై పడి రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మండలంలోని కరిచర్ల గూడెం గ్రామ సమీపంలో జాతీయ రహదారి పై చెట్లు ఇరిగిపడడంతో పలు వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పఠాన్ ఆన్సర్ భాష,హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకు న్నారు. యంత్రాలతో చెట్లను తొలగించి ట్రాఫిక్కు అంతరాయం కలవకుండా చూశారు. అలాగే పోలీసులు రంగ ప్రవేశం చేసి వాహనదారులకు ఇబ్బంది కలక్కుండా చర్యలు తీసుకున్నారు.

# ఓట్స్ అధికంగా తింటే అనర్ధాలు.. జాగ్రత్త!

ఓట్స్... చాలామంది ప్రతిరోజూ ఓట్స్ తింటూ ఉంటారు. ఓట్స్ తో మంచి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని భావిస్తారు. ఓట్స్ లో విటమిన్ బి2, విటమిన్ సి, పీచు పదార్థం, పిండి పదార్థాలు,మాంసకృత్తులు ఎక్కువగా ఉంటాయి.ఓట్స్ చాలా మంచి పౌష్టికాహారంగా చెప్పవచ్చు.అతిగా ఓట్స్ తింటే అనర్ధాలు ఇక ఓట్స్ తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అన్నమాట ఎంత వాస్తవమో అతిగా తింటే అనారోగ్యం కూడా వస్తుంది అనే విషయం అంతే వాస్తవం. ఇక ఓట్స్ తినడం వల్ల కలిగే అనారోగ్యాలు, మన శరీరానికి కలిగే నష్టాలు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం.ఓట్స్ అతిగా తినడం వల్ల అనేక అనారోగ్యాలు వస్తాయి. అధికంగా ఓట్స్ తిన్న వారిలో కొంతమందికి కడుపు ఉబ్బరం మరియు గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి.అధికంగా ఓట్స్ తింటే ఆరోగ్య సమస్యలు ఓట్స్ జీర్ణ సమస్యలకు కారణమవుతుంది. అందుకే ఓట్స్ అధికంగా తినడం మంచిదికాదు. ఓట్స్ లోని ఫైటిక్ యాసిడ్ క్యాల్షియం ,ఇనుము మరియు జింక్ వంటి కొన్ని ఖనిజాల శోషణను నిరోధిస్తుంది. ఓట్స్ అధికంగా తిన్నవారు మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడతారు. కొంతమందికి ఓట్స్ లో ఉండే ప్రోటీన్ కారణంగా అలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. ఓట్స్ పదేపదే తింటే ఇన్ఫెక్షన్స్ ఓట్స్ ను సరిగ్గా శుభ్రం చేయకపోతే, అవి తిన్నవారికి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం లేకపోలేదు. పోషకాలు బాగా ఉంటాయని అతిగా ఓట్స్ తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఓట్స్ ప్రతిరోజు తీసుకోవడం వల్ల చాలామందిలో కడుపుకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఓట్స్ ఎక్కువగా తినడం వల్ల వాటిలో క్యాలరీలు తక్కువగా ఉండటం కారణంగా మన శరీరంలో కూడా క్యాలరీల లోపం ఏర్పడే అవకాశం ఉంది.మితంగా తింటే ఆరోగ్యం కాబట్టి ఓట్స్ ను తినాలి అని అనుకుంటే ఒక నియమిత పద్ధతిలో తినడం మంచిది.

# 20 మందిపై బైండోవర్ కేసులు
## ఎస్సై సతీష్



**గోపాలపురం** మండలంలోని భీమోలు గ్రామంలో భూమి వివాదానికి సంబంధించి ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ కుమార్ సోమవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. ఆయన కథనం ప్రకారం గ్రామంలోని జీడి మామిడి తోటకు సంబంధించి ఇరు వర్గాలకు చెందిన ప్రజలు గొడవలకు దిగుతున్నారన్నారు. స్థానిక తహసీల్దార్ ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఆరు నెలల వరకు ఈ రెండు వర్గాలకు చెందిన ఏ ఒక్కరు ఎటువంటి ఘర్షణలకు దిగిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే శాంతి కి విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు.

# పరగడుపునే బెల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?

బెల్లాన్ని సహజసిద్ధమైన పద్ధతిలో తయారు చేస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే తీపి తినాలనుకునే వారు చక్కెరకు బదులుగా బెల్లం తింటే మంచిదని వైద్య నిపుణులు కూడా చెబుతుంటారు.అయితే రోజూ బెల్లం తినడం కష్టం అనుకునే వారు బెల్లాన్ని నీటిలో కలిపి కూడా తాగవచ్చు.ఈ విధంగా బెల్లం నీళ్లను తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు.చిన్న బెల్లం ముక్కను రాత్రి పూట ఒక గ్లాస్ నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను సేవించాలి. దంతాలను తోముకున్న తరువాతే ఈ నీళ్లను తాగాలి.ఉదయం బెల్లం నీళ్లను సేవిస్తే శరీరానికి శక్తి లభిస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు.చురుగ్గా పనిచేస్తారు.శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి.నీరసం, అలసట ఉండవు రోగాల నుంచి రక్షణ..బెల్లం నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. జీర్ణాశయంలో ఎంజైమ్ ఉత్పత్తి పెరుగుతుంది.దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మలబద్దకం తగ్గుతుంది. బెల్లం నీళ్లను తాగడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది.లివర్‌లోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి.లివర్‌లోని కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు బెల్లం నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాటం చేస్తాయి. కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి.దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బెల్లంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.రక్తహీనతకు ఔషధం.. బెల్లంలో ఉండే ఐరన్, ఫోలేట్ మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. వారిలో నెలసరి సమయంలో వచ్చే నొప్పులను తగ్గిస్తాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా చూస్తాయి. అలాగే ఈ నీళ్లను తాగడం వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. బెల్లంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే బెల్లం నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బెల్లం నీళ్లను తాగడం వల్ల లభించే మినరల్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరిసేలా చేస్తాయి.రాత్రి కూడా తాగవచ్చు..బెల్లం నీళ్లను ఉదయం తాగడం వీలు కాదు అనుకునే వారు రాత్రి పూట భోజనం చేసిన తరువాత లేదా నిద్రకు ముందు తాగవచ్చు. అయితే బెల్లం శరీరంలో వేడిని పెంచుతుంది. కనుక బెల్లం నీళ్లను చల్లగా తాగితే మేలు. ఈ నీళ్లను తాగితే కొందరికి పడకపోవచ్చు. విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ నీళ్లను తాగకపోవడమే మంచిది. నాణ్యమైన బెల్లంతో తయారు చేసిన నీళ్లనే తాగాలి. బెల్లం క్వాలిటీగా లేకపోయినా కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు పని ముగిసిన తరువాత బెల్లం నీళ్లను తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. ఇలా బెల్లం నీళ్లను సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# పూర్ణాహుతితో ముగిసిన శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు....





**భీమవరం :** భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసాయి. సోమవారం సాయంత్రం ఆలయ చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు, కాకులపాటి వీర రాఘవరావు దంపతులచే స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలతో ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు పండితులు సాంప్రదాయ బద్దంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 17న శనివారం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. భక్తులందరూ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# మామిడి పండ్లతో బాలత్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ....



**భీమవరం :**పౌర్ణమి సందర్భంగా భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో సోమవారం అమ్మవారికి మామిడి పండ్లతో అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నంధ్యాల నాగ రామచంద్ర రవివర్మ దంపతులు, నైనాలశెట్టి లీల సుబ్రహ్మణ్య ప్రసాద్ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి మామిడి పండ్లతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సోమవారం కేజీఆర్ఎల్ కళాశాలలో ర్యాలీ....



**భీమవరం :** పాక్ ఉగ్రవా దులను అరికట్టడంలో భారత ప్రధాని మోడీ చేస్తున్న కృషి అద్వితీయమని,పాకిస్తాన్ ఉగ్రవాదులు మన భారత సైనికుల దాడికి భయపడి పారిపోతు న్నారని,ఇది యావద్భారతం హర్షించదగ్గ విషయమని పలువురు వక్తలు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో సోమవారం కేజీఆర్ఎల్ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులు జయహెూ భారత్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల కార్యదర్శి మెంటే మనోహర్, సంయుక్త కార్యదర్శి అరేటి ప్రకాష్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ మన సైనికులు అనుక్షణం పాక్ ను ముట్టడించడమే ధ్యేయంగా రణరంగంలో చేస్తున్న యుద్ధం భారతదేశ సాహసం భారతీయుల దేశభక్తి నిరూపిస్తోందని అన్నారు. పాకిస్తాన్ ను తుడముట్టంచడమే ధ్యేయమని అన్నారు. అనంతరం పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. చెరుకువాడ రంగసాయి, ప్రిన్సిపాల్ ఇంటి శ్రీరామ చంద్రమూర్తి, పిజి డైరెక్టర్ డా తోట రామ్మూర్తి, డా ఎం గంగాధర్ రావు, లక్ష్మి ఛాయ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది జివిఎంసి సిబ్బంది నిర్లక్ష్యం ప్రమాదం జరిగితె ఎవరు బాద్యులు



**గోపాలపట్నం:**జివిఎంసి సిబ్బంది నిలువెత్తు నిర్లక్ష్యం ఇక్కడ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది, కొత్త పాలెం నుండి గోపాలపట్నం వెలుతూ రైల్వే ట్రాక్ క్రిందనుండి పైకి వెల్లె రహదారికి అడ్డంగా జివిఎంసి సిబ్బంది వదిలేసి వెళ్లిపోయారు, ఏమాత్రం బ్రేక్ డౌన్ అయ్యుంటాది, ఆవాహనం కాలు వల్లో, గెడ్డ ల్లో పూడికలు తీసె వాహనం,ఇంత నిర్లక్ష్యం గా వదిలేసి వెళ్ళిపోతె ఎదైనా ప్రమాదం జరిగితె ఎవరు సమాధానం చెబుతారని స్తానికులు ప్రశ్నిస్తున్నారు,జివిఎంసి సిబ్బంది చేసిన తప్పు కు ట్రాఫిక్ పోలీసులు సమాదానం చెప్పాల్సిన అవసరం ఏంటి అని స్థానికులు అంటు న్నారు,ఎవరైతె ఇంత నిర్లక్ష్యంగా ఈ వాహనాన్ని వదిలేసి వెళ్ళిపోయారొ ఆవ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని,ఈ వాహనాన్ని ప్రమాదం జరగక ముందె ఇక్కడ నుండి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

# శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారిని దర్శించుకున్న యాదవ కార్పొరేషన్ చైర్మన్



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ చుంచులూరు గ్రామంలో వెలసివున్న మహిమాన్వితమైన శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి దేవస్థానాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రపంచంలో ఎక్కడ లేని,చుంచులూరు గ్రామంలో మాత్రమే వెలసి ఉన్న శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందనీ,అమ్మవారి దర్శనంతో తమ జన్మ ధన్యమైనదని అన్నారు.వారికి దేవస్థాన ప్రధాన అర్చకులు సామవేద శిరోమణి మురళి కృష్ణమాచార్యులు,దేవస్థాన కమిటీ సభ్యులు ఇరుకుమారి మురళి,జొన్నా సత్యనారాయణ దేవస్థానం యొక్క ప్రశస్తిని,ప్రాముఖ్యతను వివరించారు.

# కోహ్లీ ఆస్తులు చూస్తే కళ్లు చెదరాల్సిందే..

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ.. టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత..టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావాలనే తన ఉద్దేశ్యాన్ని ఇప్పటికే భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి తెలియజేశాడు. క్రికెట్ మైదానంలో సెంచరీలు, సిక్సర్లతో అభిమానులను అలరించిన కోహ్లీ.. ఆర్థికంగా కూడా బాగా సంపాదించాడు. అతడు గతేడాది అంటే.. 2024లో రూ. 66 కోట్లు ముందస్తు పన్ను చెల్లించాడు.విరాట్ కోహ్లీ నికర ఆస్తుల విలువ దాదాపు రూ.1050 కోట్లని అంచనా. గతేడాది రూ. 66 కోట్లు ముందస్తు పన్నులు చెల్లించడం ద్వారా అత్యధిక పన్ను చెల్లించే క్రికెటర్‌గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. కోహ్లీ %దీజజ×%కు చెందిన గ్రేడ్ క్రికెటర్ కావడంతో.. ఏడాదికి రూ.7 కోట్లు సంపాదించాడు.టెస్ట్ మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డే మ్యాచ్‌కు రూ. 6 లక్షలు, టీ 20 మ్యాచ్‌కు రూ. 3 లక్షలు అతడు తీసుకుంటాడు. ఇక ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) జట్టు ప్రతి సీజన్‌కు రూ.15 -17 కోట్లు సంపాదిస్తుంది. క్రికెట్ ద్వారా ఏటా దాదాపు రూ. 25 కోట్లు సంపాదిస్తుంది. కోహ్లీ క్రికెట్ కెరీర్ 123 టెస్టుల్లో 9,230



పరుగులు, 30 సెంచరీలతోపాటు కెప్టెన్సీ ద్వారా 40 వరకు విజయాలను అందుకున్నాడు.ప్రచార కర్తగా..ఇక కోహ్లీ దాదాపు 40 పెద్ద బ్రాండ్లకు ప్రచారకర్తగా ఉన్నాడు. ఆ జాబితాలో ఉన్నాయి. ఒక ప్రకటనకు అతడు రూ. 10 కోట్లు తీసుకుంటారు. సోషల్ మీడియాలో కోహ్లికి భారీగా అభిమానులు ఉన్న సంగతి అందరికి తెలిసిందే. స్పాన్సర్డ్ పోస్టుకు రూ. 8 -10 కోట్లు వచ్చే అవకాశం ఉంది.భారీగా పెట్టుబడులు..కోహ్లీ తెలివైన పెట్టుబడులు అతని సంపదను భారీగా పెంచాయి. బ్లూ ట్రైబ్, చిసెల్ ఫిట్‌నెస్, డిజిట్ ఇన్సూరెన్స్, స్పోర్ట్స్ కాన్వో, యూనివర్స్ స్పోర్ట్స్‌బిజ్ వంటి స్టార్టప్‌లలో సైతం అతడు పెట్టుబడులు పెట్టారు.వ్యాపారాల ద్వారా.అతను ముంబైలోని 'వన్8 కమ్యూన్' రెస్టారెంట్, గోవా (ఇండియన్ సూపర్ లీగ్), టెన్నిస్, రెజ్లింగ్ జట్లు వంటి క్రీడా సంస్థలలో పాల్గొన్నాడు. ఈ వ్యాపారాలు ఏటా భారీ ఆదాయాన్ని తెస్తాయి. కోహ్లీ వన్8 బ్రాండ్, ఫిట్‌నెస్ ఉత్పత్తులు, ఫ్యాషన్ లైన్లు సైతం ప్రజాదరణ పొందాయి.ముంబై, ఢిల్లీలలో.కోహ్లీ విలాసవంతమైన జీవితం అతని సంపదకు నిదర్శనం. ముంబైలోని వర్లిలో రూ.34 కోట్లు విలువైన అపార్ట్‌మెంట్ ఉంది. రూ. 100 కోట్లకుపైగా విలువైన బంగ్లా ఉంది. అలాగే గురుగ్రామ్‌లో రూ. 80 కోట్ల విలువైన భవనంతోపాటు అలీబాగ్‌లో రూ. 30 కోట్లు విలువైన భవనం ఉన్నాయి.భార్య ఆస్తులు సైతం కోట్లలో..కోహ్లీ వద్ద బెంట్లీ కాంటినెంటల్ రేంజ్ రోవర్ వోగ్, ఆడి వంటి ఖరీదైన కార్లు సైతం ఉన్నాయి. రోలెక్స్, ఒమేగా తదితర లగ్జరీ గడియారాలను సైతం అతడు సేకరించాడు. అతడి భార్య బాలీవుడ్ నటి అనుష్క శర్మ.. నికర ఆస్తి విలువ రూ.306 కోట్లు ఉంటుంది.

## భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు..ఒక్కరోజులోనే 16 లక్షల కోట్ల లాభం..



భారత స్టాక్ మార్కెట్ మే 12, 2025న భారీ లాభాలతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 పాయింట్లు జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇది 3.74% వృద్ధిని సూచిస్తుంది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు లేదా 3.66% పెరిగి 24,830.75 వద్ద స్థిరపడింది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి.ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం, భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి.సెక్టర్ల విజయంఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2% పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5% లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8% పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7% లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6% పెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.పెరిగిన కొనుగోళ్లు..ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరడంతో 14.78% పెరిగింది. ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, %=దీ×% వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## ఒకేసారి రూ.3.5 లక్షల పెట్టుబడి..కానీ వచ్చేది మాత్రం కోటి

మీరు తక్కువ మొత్తంలో పెట్టుబడి చేసి, దీర్ఘ కాలంలో మంచి రాబడులను పొందాలని చూస్తున్నారా. అయితే అందుకోసం మీకు చక్కటి ఛాన్స్ ఉంది. అదే మ్యూచువల్ ఫండ్స్ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ దీనిలో మీరు ఒకేసారి ఇన్వెస్ట్ చేసి మీ కలలను సులభంగా సాకారం చేసుకోవచ్చు. ఈ క్రమంలో ఒకేసారి రూ.3.5 లక్షలు పెట్టుబడి చేసి, కోటి రూపాయలు ఎలా సంపాదించాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఇన్వెస్ట్ మొత్తంమ్యూచువల్ ఫండ్లు వివిధ రకాల ఆస్తులలో పెట్టుబడులు చేయడం ద్వారా మీకు లాభాలను అందిస్తాయి. ఈ లాభాల ద్వారా మీరు సమయంతో పాటు వడ్డీపై వడ్డీ (కంపౌండింగ్) విధానంలో మీరు మంచి రాబడులను పొందుతారు. ఈ క్రమంలో మీరు ఇన్వెస్ట్ చేసిన మొత్తం క్రమంగా పెరుగుతుంది. ఈ క్రమంలో మీరు సిప్ విధానంలో ఒకేసారి రూ.3.5 లక్షలు పెట్టుబడి పెట్టి, 30 సంవత్సరాల తర్వాత 12% వార్షిక వడ్డీతో కోటి రూపాయలు సంపాదించుకోవచ్చు. ఇది అసాధ్యమేమి కాదు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా, దీన్ని సాధించడం మరింత సులభం అవుతుంది.



కోటికిపైగా రాబడిమీరు సిప్ విధానంలో రూ.3.5 లక్షల పెట్టుబడి చేస్తే 30 సంవత్సరాల్లో కోటి రూపాయలుగా మారుతుంది. ఇది కంపౌండింగ్ ప్రభావం వల్ల సాధ్యమవుతుంది. ఈ క్రమంలో వార్షిక వడ్డీ రేటు సగటున 12 శాతం చొప్పున తీసుకుంటే మీకు రూ.1,04,85,973 లభిస్తాయి. ఈ క్రమంలో మీకు వడ్డీ రూపంలోనే రూ.1,01,35,973 వస్తుంది. ఒక వేళ 15 శాతం వార్షిక వడ్డీ రేటు ప్రకారం చూస్తే మాత్రం 30 ఏళ్ల తర్వాత మీకు వచ్చే మొత్తం డబుల్ అవుతుంది. అంటే మీకు రూ.2,31,74,120 వచ్చే ఛాన్స్ ఉంటుంది.

మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడి చేసే విషయంలో గమనించాల్సిన అంశాలురిస్క్ టోలరెన్స్: మీరు తీసుకునే రిస్క్ స్థాయి గురించి ఆలోచించాలి. రిస్క్ ఎక్కువగా ఉంటే రిటర్న్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి.వ్యవధి: పెట్టుబడులకు మీరు కేటాయించే సమయం ఎంత అనే దానిపై కూడా మీ రాబడులపై ఆధారపడి ఉంటుందిఫండ్ ఎంపిక: ఫండ్ గత పనితీరు, వ్యయ నిష్పత్తి వంటి అనేక అంశాలను పరిశీలించాల్సి ఉంటుందిడైవర్సిఫికేషన్: వివిధ రకాల ఫండ్లలో పెట్టుబడులు చేయాల్సిన విధానంపై ముందుగానే మీరు నిర్ణయించుకోవాలి గమనిక: ఆంధ్రజ్యోతి మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు చేయాలని సలహా, సూచనలు ఇవ్వదు. సమాచారం మాత్రమే అందిస్తుంది. కాబట్టి మీకు ఇన్వెస్ట్ చేయాలని ఆసక్తి ఉంటే నిపుణుల సలహా, సూచనలు తీసుకోవడం మంచిది.

## 'కొండ ఖాళీ అయింది కోహ్లీ స్థానాన్ని భర్తీచేసే మొనగాడు ఎవరు



123 టెస్టులు.. 9,230 పరుగులు.. 46.85 సగటు.. 30 సెంచరీలు.. 31 హాఫ్ సెంచరీలు.. కెప్టెన్ గా 68 టెస్టుల్లో 40 విజయాలు.... దూకుడు సినిమాలో మహేష్ బాబు చెప్పినట్లు ట్రాక్ రికార్డు కాదు ఆల్ టైమ్ రికార్డు. టీమ్ ఇండియా స్టార్ బ్యాట్స్ మన్ విరాట్ కోహ్లిదే ఈ రికార్డు. మరి అలాంటి వాడు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించేశాడు.. దీంతో టీమ్ ఇండియాలో పెద్ద లోటు ఏర్పడింది. మరి ఈ స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు..టెస్టు క్రికెట్లో టీమ్ ఇండియా తరఫున ట్రిపుల్ సెంచరీ కొట్టినది ఇద్దరే ఇద్దరు. ఒకరు ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అయితే మరొకడు కరుణ్ నాయర్. ఇటీవల కరుణ్ దేశవాళీ క్రికెట్లో అద్భుత ప్రతిభ చూపడంతో అతడిని కోహ్లి స్థానం భర్తీచేసేవాడిగా భావించవచ్చు. అయితే, కరుణ్ కు 33 ఏళ్లు. టీమ్ ఇండియాకు దూరమై దాదాపు ఎనిమిదేళ్లు. ఇప్పుడు అతడిని జట్టులోకి తీసుకున్నా.. వెంటనే మ్యాచ్ ఆడిస్తారా? అంటే చెప్పలేం. లేదా.. సీనియారిటీ, ఫామ్ కూడా ఉంది కాబట్టి ఆడించినా ఆశ్చర్యం లేదు.మహారాష్ట్రకు చెందిన టాలెంటెడ్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ ను కూడా కోహ్లి స్థానోం టీమ్ ఇండియాలోకి తీసుకోవచ్చు. ఇప్పటికే రుతురాజ్ పలుసార్లు టీమ్ ఇండియాలోకి వచ్చి వెళ్లాడు. 6 వన్డేలు, 23 టి20లు ఆడాడు. టెస్టులు మాత్రం ఆడలేదు. రుతురాజ్ ను టెస్టుల్లోకి తీసుకుంటే నాలుగో స్థానంలో కోహ్లికి సరైన ప్రత్యామ్నాయమే. అయితే, ఈ ఏడాది ఐపీఎల్ లో గాయపడిన రుతురాజ్ ఎప్పటికి కోలుకుంటాడోదేవదత్ పడిక్కల్ టాప్ ఆర్డర్ బ్యాటర్. కోహ్లి ఆడేది నాలుగో స్థానంలో కాబట్టి పడిక్కల్ కు కాస్త అవకాశాలు తక్కువే.రజత్ పటీదార్ రూపంలో మంచి మిడిలార్డర్ బ్యాటర్ ఉన్నప్పటికీ.. అతడికి స్వదేశంలో ఇచ్చిన చాన్సులనే సద్వినియోగం చేసుకోలేదు.వీరెవరూ కాదు అనుకుంటే ఇప్పటికే జట్టుతో ఉన్న సర్ఫరాజ్ ఖాన్ కు మరిన్ని అవకాశాలు ఇవ్వాల్సి ఉంటుంది. స్వదేశంలో న్యూజిలాండ్ పై 150 పరుగుల భారీ సెంచరీ చేసిన సర్ఫరాజ్.. ఆ తర్వాత విఫలమయ్యాడు. దీంతో ఆస్ట్రేలియాతో సిరీస్ లో అతడికి అవకాశమే ఇవ్వలేదు. మరి ఇప్పుడైనా చాన్స్ ఉంటుందో లేదోవీరేవరూ కాకుండా... అనుభవం రీత్యా రోహిత్ స్థానాన్ని కేఎల్ రాహుల్ తో భర్తీ చేసి.. కోహ్లి ప్లేస్ లో రిషభ్ పంత్ ను ఆడిద్దామని టీమ్ ఇండియా మేనేజ్ మెంట్ భావిస్తే ఇంతటితో చర్చకు తెరపడుతుంది.

## కరాచీ బేకరీ యజమాని ఎవరు పాకిస్తాన్‌తో సంబంధం ఏంటి

భారతదేశం పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితి మొత్తం ప్రపంచంలో కలకలం సృష్టించింది. ఈ ఉద్రిక్తత వేడి హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో ఉన్న కరాచీ బేకరీకి కూడా చేరింది. పాక్- భారత్ మధ్య యుద్ధం నేపథ్యంలో నిరసనకారులు బేకరీ పేరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే బేకరీ పేరు మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కరాచీ బేకరీ నిరసనలను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు 2019లో పుల్వామా దాడి సమయంలో ఈ బేకరీ కూడా ధ్వంసమైంది. ఇంతకీ కరాచీ బేకరీ పేరు మీద ఎందుకు గొడవ జరుగుతోంది? దానికి పాకిస్తాన్ తో ఏదైనా సంబంధం ఉందా? దాని యజమాని ఎవరు? పూర్తి వివరాలు తెలుసుకుందాం.

విభజన ద్వారా బేకరీ పునాది:1947 విభజన సమయంలో భారతదేశం పాకిస్తాన్ విభజన విషాదాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఖాన్‌చంద్ రామ్నాని తన నలుగురు కుమారులతో కలిసి పాకిస్తాన్‌లోని సింధ్ నుండి హైదరాబాద్‌కు వచ్చారు. అతనికి సింధ్‌లో ఆహారం, బేకరీ వ్యాపారం ఉండేది. భారతదేశానికి వచ్చేటప్పుడు అతను కరాచీ నగరం జ్ఞాపకాలను, కొన్ని ప్రత్యేక వంటకాలను తనతో తీసుకువచ్చాడు. ఈ జ్ఞాపకాలకు గౌరవసూచకంగా అతను హైదరాబాద్‌లోని తన దుకాణానికి 'కరాచీ బేకరీ' అని పేరు పెట్టాడు. 1953లో ఖాన్‌చంద్




హైదరాబాద్‌లోని మొజంజాహీ మార్కెట్‌లో కరాచీ బేకరీకి పునాది వేశారు. ఈ బేకరీ పేరు పాకిస్తాన్‌లోని కరాచీ నగరం నుండి ప్రేరణ పొందింది. కానీ దీనిని ఒక భారతీయ కుటుంబం నిర్వహిస్తోంది.వ్యాపారం విస్తరణ:ఈ సింధీ వ్యాపారవేత్త ఖాన్‌చంద్ రామ్నాని 1960లలో క్రమంగా తన వ్యాపారాన్ని విస్తరించాడు. అతను చేతితో తయారు చేసిన స్వీట్స్, ఉస్మానియా బిస్కెట్లను అమ్మడం ప్రారంభించాడు. ఇది హైదరాబాద్ ప్రజలకు ఇష్టమైనవిగా మారాయి. ప్రారంభంలో అతను టోకు వ్యాపారుల నుండి బేకరీ ఉత్పత్తులను కొనుగోలు చేసి అమ్మేవాడు. కానీ తరువాత అతను తన సొంత ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభించాడు. 2007లో రామ్నాని కుటుంబం నగరంలోని సంపన్న ప్రాంతమైన బంజారా హిల్స్‌లో రెండవ శాఖను ప్రారంభించింది. తరువాత ఖాన్‌చంద్ కుమారుడు లేఖరాజ్, రామ్నాని కుటుంబంలోని ఇతర సభ్యులు ఈ బేకరీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం బేకరీ యజమానులు రాజేష్, హరీష్ రామ్నాని.అనేక నగరాల్లో అవుట్‌లెట్‌లు:కరాచీ బేకరీకి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై సహా అనేక నగరాల్లో శాఖలు ఉన్నాయి. మీడియా నివేదికల ప్రకారం, దీనికి హైదరాబాద్‌లోనే 24 అవుట్‌లెట్‌లు ఉన్నాయి. ఈ బేకరీలోని పండ్లు, ఉస్మానియా బిస్కెట్లు అత్యంత ప్రసిద్ధి చెందాయి.

## రిటైర్ అవ్వాలనుకోలేదు.. రోహిత్ షాకింగ్ కామెంట్స్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీసెంట్‌గా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. మరి కొన్నేళ్లు ఆడే సత్తా ఉన్నా హిట్‌మ్యాన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్-2025 మధ్యలోనే రిటైర్మెంట్ డెసిషన్ గురించి అనౌన్స్ చేశాడు. ఆల్రెడీ టీ20లకు గుడ్‌బై చెప్పిన హిట్‌మ్యాన్.. ఇక మీదట వన్డేల్లో మాత్రమే కొనసాగనున్నాడు. తాజాగా దీనిపై అతడు స్పందించాడు. రిటైర్ అవ్వాలని తాను అనుకోలేదన్నాడు. తాను ఏదీ ప్లాన్ చేయ లేద న్నాడు. ఏదీ ముందుగా నిర్ణయిం చలేమన్నాడు రోహిత్. టీ20 వరల్డ్ కప్-2024ను సొంతం చేసుకోగానే తాను ఇంకొన్నాళ్లు ఆడాలని అనుకున్నానని, కానీ ఆ తర్వాత ఆలోచిస్తే టీమ్ నుంచి బయటకు వెళ్లడానికి అదే సరైన సమయమని అనిపించిందన్నాడు.అంత ఈజీ కాదుబరిలోకి దిగి తాను ఏదైతే చేయాలని ప్లాన్ చేస్తానో.. అది చేయలేని రోజు ఆట నుంచి పూర్తిగా తప్పుకుంటానని రోహిత్ స్పష్టం చేశాడు. ఇప్పుడు మాత్రం క్రికెట్‌ను ఆస్వాదిస్తున్నానని తెలిపాడు. తాను ఈ స్థాయిలో ఉండటానికి ఈ గేమే కారణమని చెప్పుకొచ్చాడు. క్రికెట్ తనకు ఎన్నో విషయాలు నేర్పిందన్నాడు హిట్‌మ్యాన్. ఆటలో నుంచి నేర్చుకునే విషయాలు నిజజీవితంలోనూ ఆచరించడానికి అనుగుణంగా ఉంటాయన్నాడు. లైఫ్‌లో ఏదీ అంత ఈజీగా రాదని.. నిబద్ధతత, క్రమశిక్షణతో కష్టపడితే గానీ కావాలనుకున్నదొరదకదన్నాడు రోహిత్. న్యాచులర్ టాలెంట్ లాంటి పదాలు వాడొద్దన్నాడు. నెట్స్‌లో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపితే, అహర్నిషలు ప్రాక్టీస్ చేస్తేనే ప్లేయర్ గేమ్ న్యాచురల్‌గా కనిపిస్తుందని టీమిండియా కెప్టెన్ స్పష్టం చేశాడు. కష్టాన్ని నమ్ముకుంటే ఏదైనా సాధ్యమేనని వ్యాఖ్యానించాడు రోహిత్.

## ఫేర్‌వెల్ లేకుండానే రోహిత్-కోహ్లీ రిటైర్మెంట్

టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టుల నుంచి తప్పుకున్నాడు. 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌కు అతడు గుడ్‌బై చెప్పేశాడు. ఇప్పటికే టీ20ల నుంచి తప్పుకున్న కింగ్.. ఇకపై వన్డేల్లోనే కనిపించనున్నాడు. సారథి రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన షార్ట్ గ్యాప్‌లోనే కోహ్లీ కూడా అదే బాటలో నడవడంతో భారత టెస్ట్ టీమ్ ఫ్యూచర్ సందిగ్ధంలో పడింది. ఇద్దరు దిగ్గజాలు వెళ్లిపోవడంతో కుర్రాళ్లతో కూడిన జట్టు ఎలా రాణిస్తుందోననేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇదే తరుణంలో రోహిత్-కోహ్లీ రిటైర్మెంట్ మీదా జోరుగా చర్చ నడుస్తోంది. ఇద్దరూ ఫేర్‌వెల్ మ్యాచ్ లేకుండానే ఫార్మాట్ నుంచి తప్పుకోవడం ఏంటనే డిస్కషన్స్ ఊపందుకున్నాయి. ఎందుకిలా చేశారని అంతా ఆలోచనల్లో పడ్డారు.వన్డేలు, టీ20ల సంగతి ఎలా ఉన్నా..




టెస్టుల్లో మాత్రం ఏ ప్లేయర్ అయినా ఫేర్‌వెల్ కోరుకుంటారు. క్రికెట్‌లో అత్యున్నత ఫార్మాట్‌గా భావించే టెస్టుల్లో తమ సన్నిహితులు, స్నేహితులు, కుటుంబసభ్యులు, అభిమానుల మధ్య చివరి మ్యాచ్ ఆడి గ్రాండ్‌గా వీడ్కోలు పలకాలని భావిస్తారు. అందుకే ఆటగాళ్లు ఫామ్ కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నా ఫేర్‌వెల్ మ్యాచ్‌లో ఆడిస్తుంటాయి బోర్డులు. కొన్నిసార్లు చివరి పోరులో కెప్టెన్సీ చేసే చాన్స్ కూడా ఇస్తుంటాయి. అయితే కోహ్లీ-రోహిత్ మాత్రం ఫేర్‌వెల్ లేకుండానే టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. దీనికి వీళ్లిద్దరి తప్పా.. లేదా బీసీసీఐదే మిస్టేకా అనే అనుమానాలు వస్తున్నాయి.

## పేటీఎంకు మరో దెబ్బ..



భారత డిజిటల్ పేమెంట్ దిగ్గజ సంస్థ పేటీఎం మరో ఆర్థిక దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. చైనాకు చెందిన ఫిన్‌టెక్ సంస్థ యాంట్ గ్రూప్ పేటీఎంలో తన 4% వాటాను దాదాపు 242 మిలియన్లకు (సుమారు రూ. 2,200 కోట్లు) విక్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. బ్లాక్ డీల్ ద్వారా యాంట్ గ్రూప్ తన వాటాను షేరుకు రూ. 809.75 ధర వద్ద విక్రయించనుందని సమాచారం. ఈ లావాదేవీ మే 13, 2025న జరిగే అవకాశం ఉందని రాయిటర్స్‌తో సహా పలు మీడియా సంస్థలు నివేదించాయి. ఈ క్రమంలో పేటీఎం వాటా విక్రయం వెనుక ఉన్న కారణాలు, దాని ప్రభావాలు, పేటీఎం భవిష్యత్తుపై ఇది ఎలాంటి ప్రభావం చూపనుందనే విశేషాలను ఇప్పుడు తె గ్రూప్ వాటా విక్రయంయాంట్ గ్రూప్, చైనాకు చెందిన ఆలీబాబా గ్రూప్ ఫిన్‌టెక్ విభాగం, 2015 నుంచి పేటీఎంలో పెట్టుబడులు పెడుతోంది. ఒకప్పుడు పేటీఎంలో 30% వాటాను కలిగి ఉన్న యాంట్ గ్రూప్ క్రమంగా తన వాటాను తగ్గిస్తూ వస్తోంది. 2023లో పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ యాంట్ ఫైనాన్షియల్ నుంచి 10.3% వాటాను628 మిలియన్లకు కొనుగోలు చేసి, కంపెనీలో అతిపెద్ద వాటాదారుగా మారారు. ఈ లావాదేవీ తర్వాత యాంట్ వాటా 13.5%కి తగ్గింది.ఇప్పుడు మరో 4% వాటాను విక్రయించడం ద్వారా యాంట్ తన వాటాను మరింత తగ్గించుకోనుంది. ఇది పేటీఎం మీద చైనీస్ పెట్టుబడుల తగ్గుదలను సూచిస్తుంది. ఈ బ్లాక్ డీల్ గురించి సమాచారం మొదట సీఎన్‌బీసీ-అవాజ్ ద్వారా వెలుగులోకి వచ్చింది. యాంట్‌ఫిన్ నెదర్లాండ్స్ హోల్డింగ్ బీ.వీ. ద్వారా ఈ 2.6 కోట్ల షేర్ల విక్రయం జరగనుందని, షేరు ధర రూ. 809.75గా నిర్ణయించబడిందని నివేదికలు చెబుతున్నాయి. ఈ ధర ప్రస్తుత మార్కెట్ ధర కంటే 6.5% తక్కువగా ఉండటం విశేషం.

### ట్రేడ్ వార్‌కు 90 రోజులు బ్రేక్.. అమెరికా-చైనా చర్చలు ఫలప్రదం




ప్రతీకార సుంకాలతో వాణిజ్య వర్గాలను, పలు దేశాల స్టాక్ మార్కెట్లను షేక్ చేసిన అమెరికా ఓ దారికి వచ్చాయి. తాజా సమావేశాలలో ఓ అవగా హనకు వచ్చాయి. ఒక దేశం మీద మరొకటి పో టాపోటీగా విధించుకున్న టారిఫ్‌లను తాత్కాలికంగా తగ్గించుకునేందుకు సిద్ధమవుతున్నాయి. ఇరు దేశాల మధ్య ఈ రోజు స్విట్జర్లాండ్ వేదికగా చర్చలు జరిగాయి.

ఇరు దేశాల మధ్య చర్చలు ఫలప్రదం అయ్యాయి. దీంతో ఇరు దేశాలు 90 రోజుల పాటు తమ టారిఫ్‌లను 115 శాతం మేర తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నాయి. ప్రస్తుతం అమెరికా దిగుమతుల మీద చైనా 125 శాతం సుంకాలు విధిస్తోంది. తాజా ఒప్పందం ప్రకారం 115 శాతం తగ్గింపు అంటే అమెరికా దిగుమతులపై చైనా పన్నులు పది శాతానికి దిగి వస్తాయి. ఇక, చైనా దిగుమతులపై అమెరికా 145 శాతం పన్నులను విధించింది. తాజా ఒప్పందం ప్రకారం ఆ పన్నులు 30 శాతానికి దిగి వస్తాయి.90 రోజుల పాటు ఈ పన్నులు అమల్లో ఉంటాయి. ఈ మేరకు అమెరికా ట్రెజరరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నిర్ణయంతో ప్రపంచ స్టాక్ మార్కెట్లు లాభాల్లో పయనిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత చాలా దేశాలపై ప్రతీకార సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. అయితే ఆర్థిక మాంద్యం భయాలతో ఆ పన్నులకు బ్రేక్ ఇచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చిరంజీవికి భార్యగా, చెల్లెలుగా నటించిన ఏకైక హీరోయిన్ ఎవరో తెలుసా




మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి.. తెలుగు ఇండస్ట్రీలో నెంబర్ వన్ హీరోగా ఓ వెలుగు వెలిగారు...వెలుగుతున్నారు కూడా. ఎటువంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి నెంబర్ వన్ హీరోగా చిరంజీవి నిలిచారు.ఇండస్ట్రీకి చెందిన హీరోల కొడుకులు వారసులుగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ వారిని దాటుకుని మరీ నెంబర్ వన్ స్థానాన్ని చిరంజీవి కైవసం చేసుకున్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు తెలుగులో టాప్ హీరోగా చిరంజీవి నిలిచారంటే ఆయన స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు.ఒకానొక సమయంలో దేశంలోనే అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోగా చిరంజీవి నిలిచారు.రాజకీయాలకు గుడ్ బై చెప్పిన తర్వాత , చిరంజీవి తిరిగి సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత కూడా ఆయన కుర్ర హీరోలకు గట్టి పోటీనిస్తున్నారు. చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలను లైన్లో పెట్టారు. విశ్వంభర సినిమాతో పాటు మరో రెండు సినిమాల్లో నటిస్తున్నారు చిరంజీవి. ఇదిలా ఉంటే చిరంజీవి తన కెరీర్‌లో చాలామంది హీరోయిన్లతో నటించారు.అయితే ఓ హీరోయిన్ మాత్రం చిరంజీవితో హీరోయిన్‌గా చెల్లెలుగా నటించారు. ఆ హీరోయిన్ మరెవరో కాదు నయనతార. సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న నయనతార స్టార్ హీరోల అందరితోనూ నటించింది. నయనతార చిరంజీవితో రెండు సినిమాల్లో నటించారు. సైరా, గాడ్ ఫాదర్ సినిమాల్లో చిరంజీవి, నయనతార కలిసి నటించారు. సైరా సినిమాలో చిరంజీవికి భార్యగా నటించిన నయనతార, గాడ్ ఫాదర్ సినిమాలో చిరంజీవికి చెల్లెలుగా నటించారు. ఇలా నయనతార చిరంజీవి పక్కన రెండు మెప్పించారు.

# జూనియర్ ఎన్టీఆర్ పేరుపై నందమూరి ఫ్యామిలీ కౌంటర్..పెట్టుకుంటే రాలేదు..పుట్టుకతోనే వచ్చిందంటూ




గత కొంతకాలంగా నందమూరి కుటుంబంలో విభేదాలు చోటు ఉన్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్, బాలకృష్ణల మధ్య మనస్పర్థలు తలెత్తుతున్నాయని పలు వార్తలు విని పిస్తున్నాయి. ముఖ్యంగా హరికృష్ణ మరణం తర్వాత , నందమూరి కుటుంబంలో ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ ఒంటరయ్యారు.ఇదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు అరెస్ట్‌పై నందమూరి కుటు ంబం అంతా స్పందించినప్పటికీ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ లు మాత్రం ఈ ఘటనపై రియాక్ట్ కాలేదు. అప్పటి నుంచి నారా, నందమూరి కుటుంబం ఎన్టీఆర్, కల్యాణ్ రామ్‌లను దూరం పెడుతూ వస్తోంది.ఇటీవల నందమూరి కుటుంబం నుంచి ఎన్టీఆర్‌ను దూరం చేసే కార్యక్రమం ఒకటి జరిగింది. ఇటీవలే బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించింది. బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడంపై సినీ ,రాజకీయ ప్రముఖులందరూ స్పందించారు. దీనిపై ఎన్టీఆర్, కల్యాణ్ రామ్‌లు సైతం రియాక్ట్ అయ్యారు. ప్రతిష్టాత్మక పద్మభూషణ్ అవార్డుతో సత్కరించబడిన బాల బాబాయ్‌కి హృదయపూర్వక అభినందనలు. ఈ గుర్తింపు మీరు సినిమాకు చేసిన అసమానమైన కృషికి మరియు మీ అవిశ్రాంత ప్రజా సేవకు నిదర్శనం అంటూ ఎన్టీఆర్ ట్వీట్టర్ వేదికగా స్పందించారు.దీంతో నందమూరి కుటుంబంలో విభేదాలు తొలగిపోయినట్టే అభిమానులు భావించారు. కానీ నందమూరి కుటుంబంలో విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు రావడంతో నందమూరి, నారా కుటుంబాలు కలిసి స్పెషల్ పేపర్ యాడ్ ఇచ్చారు. ఈ యాడ్‌లో ఈ రెండు ఫ్యామిలీలకు చెందిన అందరి పేర్లు కనిపించాయి.కానీ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ పేర్లు మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఆ తర్వాత దీనికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్యామిలీ పార్టీలో కూడా ఎక్కడా ఎన్టీఆర్ కనిపించలేదు. దీంతో ఆయనకు ఆహ్వానం అందలేదని అర్థం అయింది.
తాజాగా మరోసారి ఎన్టీఆర్ పేరుపై నందమూరి ఫ్యామిలీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. నందమూరి ఫ్యామిలీ నుంచి మరో హీరో ఎంట్రీ ఇస్తున్నాడు. నందమూరి హరికృష్ణ పెద్ద కుమారుడు జానకి రామ్ కుమారుడు తారక రామారావు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. వై. వి. ఎస్. చౌదరి దర్శకత్వంలో తన మొదటి చిత్రంలో నటించబోతున్నాడు తారక రామారావు. ఈ సందర్భంగా నందమూరి ఫ్యామిలీ మొత్తం కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ..జానకి రామ్ కుమారుడు తారక రామారావు అమెరికాలో పుట్టారని,అప్పుడే అతనికి ఈ పేరు పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.పుట్టుకతోనే అతనికి తారక రామారావు పెట్టామని, అంతేగాని ఇప్పుడు కొత్తగా పెట్టింది కాదంటూ ఆయన చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు ఆ పేరుపై ఆయన అంత క్లారిటీ ఇచ్చారో ఎవరికి అర్థం కాలేదు. హరికృష్ణ ఓ సమయంలో మాట్లాడుతూ.. తన మూడో కుమారుడుకు మా నాన్నగారు తన పేరునే కావాలని పెట్టారని వెల్లడి ంచారు.అప్పటి నుంచి జూనియర్ ఎన్టీఆర్ పేరు వాడుకలోకి వచ్చింది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ పేరును ఉద్దేశించే నందమూరి ఫ్యామిలీ ఇలా మాట్లాడి ఉంటారని ఆయన అభిమానులు భావిస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ అసలు పేరు గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్ నడించింది. సరిగ్గా ఇదే సమయంలో టాపిక్‌గా మారింది.

# రామ్ చరణ్ కెరీర్‌లో చెత్త రికార్డు.. సీరియల్ కంటే దారుణంగా



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మెగాస్టార్ చిరంజీవి వారసుడుగా ఎంట్రీ ఇచ్చిన రామ్ చరణ్ , అతి తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. చిరుత సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన రామ్ చరణ్, తన రెండో సినిమా మగధీరతో ఇండస్ట్రీ కొట్టి స్టామినా చూపించాడు. ఇక రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్‌గా ఎదిగాడు.అయితే భారీ ఈ ఏడాది భారీ అంచనాల మధ్య విడుదలైన గేమ్ ఛేంజర్ సినిమా అభిమానులను నిరాశ పరిచింది.తమిళ స్టార్ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. రామ్ చరణ్ కెరీర్‌లోనే ఈ సినిమా అతి పెద్ద ఫ్లాప్‌గా నిలిచింది. సినిమా కలెక్షన్ల విషయంలో కూడా పెద్ద దుమారమే చేలరేగింది. వచ్చిన కలెక్షన్లకు, ప్రకటించిన కలెక్షన్లకు రూ.100 కోట్లకుపైగానే తేడా కనిపించింది. దీంతో 'గేమ్ ఛేంజర్' కలెక్షన్లు ఫేక్ అని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కలెక్షన్ల విషయంలో విపరీతమైన ట్రోల్స్ రావడంతో , నిర్మాతలు వెనక్కి తగ్గారు. 'గేమ్ ఛేంజర్' రెండో రోజు నుంచి కలెక్షన్లు ప్రకటించడం ఆపేశారు.
చిత్ర నిర్మాత దిల్ రాజు సైతం గేమ్ ఛేంజర్ కలెక్షన్లు ఫేక్ అని బహిరంగంగా తేల్చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా మొత్తం 195 కోట్లు వసూలు చేసింది.రూ.450 కోట్ల రూపాయిలతో భారీ బడ్జెట్‌తో 'గేమ్ ఛేంజర్'ను నిర్మించారు. ఫలితంగా రూ.155 కోట్ల నష్టాన్ని ఈ సినిమా మిగిల్చింది. మొత్తానికి రామ్ చరణ్ కెరీర్‌లోనే 'గేమ్ ఛేంజర్' అతి పెద్ద ఫ్లాప్‌గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచిన ఈ సినిమా , తాజాగా బుల్లితెరపై కూడా డిజాస్టర్‌గా నిలిచింది. గేమ్ ఛేంజర్ శ్యాటిలైట్ హక్కులను జీ తెలుగు సొంతం చేసుకుంది.తాజాగా ఈ సినిమాను జీ తెలుగు ఛానెల్‌లో ప్రసారం అయింది. బుల్లితెర ప్రేక్షకులు కూడా ఈ సినిమాను చూడటానికి పెద్దగా ఆసక్తి చూపించలేదు.గేమ్ ఛేంజర్ సినిమా 5.2 టీఆర్పీ రేటింగ్ సొంతం చేసుకుంది. స్టార్ హీరోల సినిమాల్లో అతి తక్కువ టీఆర్పీ రేటింగ్ అని చెప్పాలి. అంతే కాకుండా పడమటి సంధ్యారాగం సీరియల్ టీఆర్పీ రేటింగ్ కంటే గేమ్ ఛేంజర్ సినిమా రేటింగ్ తక్కువగా నమోదైనట్టు తెలుస్తోంది. పడమటి సంధ్యారాగం సీరియల్ 5.78 టీఆర్పీ రేటింగ్ సొంతం చేసుకుంది. ఇలా రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా సీరియల్ కంటే దారుణమైన రేటింగ్‌ను సొంతం చేసుకుంది.

# నందమూరి వంశం నుంచి మరో ఎంట్రీ.. గ్రాండ్ గా కొత్త సినిమా ప్రారంభం



నందమూరి వంశం నుంచి మరో యంగ్ హీరో రాబోతున్నాడు. జూనియర్ ఎన్టీఆర్ అన్న స్వర్గీయ జానకీ రామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఇవాళ ఈ చిత్రం పూజా కార్యక్రమం నిర్వహించారు. నారా భువనేశ్వరి క్లాప్ కొట్టి నటీనటులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ చిత్రానికి వై.వి.ఎస్.చౌదరి దర్శకత్వం వహిస్తున్నాడు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని అన్ని హంగులతో నిర్మించనున్నారు.నందమూరి వంశం నుంచి నాలుగో తరం వారసుడు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. స్వర్గీయ నందమూరి హరికృష్ణ మనవడు, స్వర్గీయ జానకిరామ్ కుమారుడు హీరోగా కొత్త సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఇవాళ అంగరంగ వైభవంగా జరిగాయి. నారా భువనేశ్వరి ఈ చిత్రానికి క్లాప్ కొట్టారు. అనంతరం నటీనటులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నందమూరి తారక రామారావు హీరోగా ఈ చిత్రానికి వై.వి.ఎస్.చౌదరి దర్శకత్వం వహిస్తున్నాడు.ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనేశ్వరి, లోకేశ్వరి, పురందేశ్వరిలతో పాటు ఎన్టీఆర్ ఫ్యామిలీ సభ్యులు తరలివచ్చారు. యువ హీరో నందమూరి తారక రామారావును ఆశీర్వదించారు. ఇక యలమంచలి గీతా ఎన్టీఆర్ (న్యూ టాలెంట్ రోర్స్) బ్యానర్‌పై ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక ఈ చిత్రంలో వీనా రావు అనే అచ్చమైన తెలుగమ్మాయి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనుంది.
ఇక డైరెక్టర్ వై.వి.ఎస్.చౌదరికి నందమూరి వంశంతో మంచి సంబంధాలు ఉన్నాయి. శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆ తర్వాత అక్కినేని నాగార్జున, నందమూరి హరికృష్ణ హీరోలుగా సీతారామరాజు తీశారు. మహేష్ బాబు హీరోగా యువరాజు సినిమాను తెరకెక్కించాడు. ఆ తర్వాత లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య, దేవదాసు, ఒక్క మగాడు, సలీమ్, రేయ్ సినిమాలకు దర్శకత్వం వహించాడు. చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు వై.వి.ఎస్.చౌదరి.

# ఆ సమయంలో నరకం అనిపించింది.. ఆ ఘటనను మరువలేను..



దక్షిణాదిన అగ్ర కథానాయికల్లో సమంత ఒకరు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ.. ఇలా భాషతో సంబంధం లేకుండా అన్ని రకాల చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మొదట్లో మోడలింగ్ చేసిన సామ్.. 2010లో ఏ మాయ చేశావే చిత్రంతో తెలుగులో ఆరంగేట్రం చేసింది. తొలి సినిమాతోనే అందర్నీ మాయ చేసింది. ఆ తర్వాత వరుసగా ఆఫర్స్ ఆమెకు క్యూ కట్టాయి. బృందావనం, దూకుడు (2011), ఈగ (2012), ఎటో వెళ్లి పోయింది మనసు (2012), సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (2013), అత్తారింటికి దారేది (2013).. తదితర చిత్రాలతో అతి తక్కువ సమయంలోనే తెలుగు నాట టాప్ హీరోయిన్ గా మారింది.2010లో ఏ మాయ చేశావే చిత్రంతో అక్కినేని యువ సామ్రాట్ నాగ చైతన్యతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారింది. అలా అక్టోబర్ 6, 7 2017లో సమంత, నాగ చైతన్యల పెళ్లి జరిగింది. గోవాలో హిందూ, క్రిస్టియన్ సాంప్రదాయాల ప్రకారం వీరి వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత ఇద్దరూ టాలీవుడ్ స్టార్ కపుల్స్ గా గుర్తింపు తెచ్చుకున్నారు.కానీ ఇరువురి వ్యక్తిగత కారణాల వల్ల 2 అక్టోబరు, 2021న విడిపోతున్నట్టు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ విషయాన్ని నాగ చైతన్య ట్విట్టర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఇక సమంత సైతం నాగ చైతన్యతో విడిపోతున్నట్లు తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. దీంతో వీరి వివాహానికి శుభం కార్డు పడింది. ఆ తర్వాత నాగచైతన్య.. నటి శోభిత ధూళిపాళ్లను 2024లో వివాహం చేసుకున్నాడు.

# స్టేజీ పైనే కుప్పకూలిన హీరో విశాల్.. హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు



కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ మనందరికీ సుపరిచితమే. ఆయన సినిమాలు తెలుగు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ఆయనకు అభిమానులు ఉన్నారు. అయితే హీరో విశాల్ మరోసారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన స్టేజీపైనే కుప్పకూలి పడిపోయారు. దీంతో ఆయన్ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.ప్రముఖ తమిళ హీరో విశాల్ ఆరోగ్యంపై ఇప్పటికే చాలా కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఆయన షూటింగ్స్ కు దూరంగా ఉంటున్నారు. ఎప్పుడూ ఫిట్ గా ఉండే విశాల్.. ఈ మధ్య సన్నగా పీలగా మారిపోయి.. వణుకుతూ కనిపించారు. దీంతో ఆయన ఆరోగ్యంపై అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి విశాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న విశాల్.. అక్కడే స్టేజీపైనే ఉన్నట్టుండి కుప్పకూలారు. దీంతో ఆయనకు ప్రథమ చికిత్స చేసి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు సమాచారం.తమిళనాడులోని విల్లుపురంలో కూవాకం కూతాండవర్ దేవాలయ ఉత్సవం సందర్భంగా తిరునంగైవుల అలకిప్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే.. స్టేజీ ఎక్కిన కొద్ది సేపటికే ఆయన స్పృహ తప్పి కింద పడిపోయారు. అయితే.. ప్రాథమిక చికిత్స తర్వాత అనారోగ్యం నుంచి కాస్త తేరుకున్నారు విశాల్. ఆ తర్వాత ఆయన ఆస్పత్రికి బయల్దేరారు. విశాల్ ఒక్కసారిగా కుప్పకూలడంతో ఆ కార్యక్రమంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది.అయితే గతంలో ఎంతో ఫిట్ గా ఉండే విశాల్ ఇప్పుడు ఇలా మారిపోవడానికి మాట్లాడుకుంటున్నారు.

# టాలీవుడ్ క్రేజీ హీరో సరసన ఛాన్స్.. ప్రియాంక మోహన్‌కు కలిసోస్తుందా



ప్రియాంక మోహన్.. దక్షిణాదిలోని క్రేజీ హీరోయిన్లలో ఒకరు. 2019లో విడుదలైన ఓంత్ కథే హెల్లా అనే సినిమాతో కన్నడ సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసిన ప్రియాంక ఆ తర్వాత కన్నడతోపాటు తమిళం లోనూ వరుస అవకాశాలు అందుకుంది. అదే ఏడాదిలో న్యాచురల్ స్టార్ నాని నటించిన గ్యాంగ్ లీడర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాతో నటిగా అందరి హృదయాలు గెలుచుకుంది. అందం, అభియనం.. అమాయకత్వంతో కట్టిపడేసింది. కానీ అంతగా అవకాశాలు మాత్రం అందుకోలేదు. ఆ తర్వాత 2021లో శ్రీకారం అనే సినిమాతో మరోసారి తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో శర్వానంద్ హీరోగా కనిపించారు.అలాగే తమిళంలో హీరో సరసన నటించి సూపర్ హిట్స్ అందుకుంది. సూర్య నటించిన ఈథర్కుమ్ తుడింథవన్, శివకార్తికేయన్ నటించిన డాన్, టిక్ టోక్, ధనుష్ నటించిన కెప్టెన్ మిల్లర్ వంటి తమిళ చిత్రాలలో ప్రధాన పాత్ర పోషించింది. చివరగా రవిమోహన్ నటించిన బ్రదర్ సినిమాలో నటించింది. అలాగే ధనుష్ తెరకెక్కించిన జాబిలమ్మా నీకు అంత కోపమా చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ నటిస్తోన్న ఓజీ చిత్రంలో నటిస్తుంది.అలాగే తాజాగా తెలుగులో మరో క్రేజీ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సరసన ప్రియాంక మోహన్ నటించనున్నట్లు తెలుస్తోంది.

# పెద్ద స్టార్ హీరోలు లేరు.. భారీ బడ్జెట్ మూవీ కాదు.. అయినా బాక్సాఫీస్ షేక్ చేసింది..



ఎలాంటి అంచనాలు లేకుండా అడియన్స్ ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకున్న సినిమాలు చాలా ఉన్నాయి. అందులో మనం మాట్లాడుకోబోయే సినిమా ఒకటి. పెద్ద పెద్ద హీరోలు కాదు.. చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ షేక్ చేసింది. ప్రేక్షకులను ఆద్యంతం కడుపుబ్బా నవ్వించింది. ఆల్ టైమ్ ఎవర్ గ్రీన్ హిట్ కామెడీ మూవీస్ అంటే ముందు ఈ సినిమా పేరే గుర్తుకు వస్తుంది. ఈతరం ప్రేక్షకులను అంతగా తెలియకపోవచ్చు. కానీ 90సినీప్రియులకు ఇష్టమైన కామెడీ చిత్రాల్లో ఇది ముందుంటుంది హైరా ఫేరీ. ఈ సినిమా ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. మలయాళ సినిమాల్లో హాస్య రారాజు ప్రియదర్శన్ ఈ సినిమాతోనే బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత హిందీలో హంగామా, భూల్ భూలయ్యా, దే దానా దాన్ వంటి హిట్ చిత్రాలను రూపొందించారు.అలాగే మరో బ్లాక్ బస్టర్ హిట్ కామెడీ మూవీ మాల మాల్ వీక్లి. ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ 2006లో విడుదలైంది. ఇందులో పరేష్ రావల్, రితేష్ దేశ్‌ముఖ్, రాజ్‌పాల్ యాదవ్ ప్రధాన పాత్రలు పోషించారు. అలాగే ఇందులో రీమా సేన్, టిక్ తల్సానియా, శక్తి కపూర్ కీలకపాత్రలు పోషించారు.కథ విషయానికి వస్తే.. మల మాల్ విక్లీ సినిమా ఒక చిన్న గ్రామంలో జరుగుతుంది. అక్కడ లీలాధర్ (పరేష్ రావల్) అనే వ్యక్తి లాటరీ గెలిచి ధనవంతుడు కావాలని కలలు కంటాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861